
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

పెద్దపల్లి

బుధవారం ▪ 2-8-2017

మల్లికార్జుననగర్ పాఠశాలకు విద్యార్థులొచ్చారు..



మల్లికార్జున్ నగర్ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు

- ఓదెల 6లో

హరిత విప్లవంలో అగ్రస్థానం..

ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి పనులు ప్రారంభిస్తున్న మంత్రులు తుమ్మల, ఈటల



- పల్లెల నుంచి పట్టణాల వరకు ముమ్మరంగా హరితహారం
- అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి
- ఏడాదిలోనే ఖమ్మంపల్లి బ్రిడ్జి పూర్తి చేస్తాం
- అభివృద్ధి పనుల కోసం జిల్లాకు రూ. 283 కోట్లు
- ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఢిల్లీ నుంచి నాయకులు
- మానేరుపై వంతెన పనులకు మంత్రులు తుమ్మల, ఈటల శంకుస్థాపన
- సింగరేణి ఆర్‌జీ-3 డివిజన్‌లో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం



మొక్క నాటుతున్న మంత్రి నాగేశ్వర్‌రావు

హరిత విప్లవంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలోఉందని మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు , ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీకాలనీ పరిధి కోల్ కారిడార్ రోడ్డు వద్ద సింగరేణి ఆర్‌జీ-3 డివిజన్ ఏర్పాటు చేసిన వందెకరాలస్థలంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి మంత్రులు ప్రారంభించారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి సమీపంలో మానేరు నది పై రూ. 50 కోట్లతో నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. పల్లెల్లో నుంచి పట్టణాల వరకు హరితహారం ముమ్మరంగా కొనసాగుతోందని, అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఏడాదిలోనే ఖమ్మంపల్లి బ్రిడ్జి పూర్తి చేస్తామన్నారు.

- మంథని/ముత్తారం 20, 8లో



మధురమ్మతో మాట్లాడుతున్న వరవరరావు

జగిత్యాల నుంచి జంగల్ మహల్‌దాకా పెద్దపల్లి విప్లవోద్యమం

- తెలంగాణలో రాజ్యమేలుతున్న లిక్కర్, ఇసుక మాఫియా
- జగిత్యాల, సిరిసిల్ల పోరాటాలను పునరావృతం కానివ్వొద్దు
- విరసం నేత వరవరరావు

-పెద్దపల్లి కల్చరల్ 3లో



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

టీఆర్‌ఎస్‌తో రాజకీయ పొత్తులుండవు

- బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినం
- 10 నుంచి స్థానిక సమస్యలపై మండల స్థాయిలో ఆందోళనలు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి 20లో



ర్యాలీలో కార్యకర్తలతో వస్తున్న బంగారు లక్ష్మణ్

వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట..



- జిల్లాకు రూ. 7.14 కోట్ల నిధుల కేటాయింపు
- 115 ట్రాక్టర్లకు రూ. 4 కోట్ల సబ్సిడీ
- ఆర్‌కేవీవై ద్వారా రూ. 60 లక్షల నిధులు
- గత ఏడాది మురిగిపోయిన నిధులు
- ముందుచూపుతో వ్యవహరిస్తేనే రైతులకు మేలు

వ్యవసాయ యాంత్రీకరణకు పెద్ద పీటవేస్తోన్న ప్రభుత్వం జిల్లాకు ఈ ఏడాది రూ. 7.14 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధుల్లో నాలుగు కోట్ల రూపాయల నిధులను 115 ట్రాక్టర్లకు కేటాయించారు. గత ఏడాది జిల్లాకు కేటాయించిన నాలుగు కోట్ల రూపాయల నిధుల్లో కేవలం కోటి రూపాయల నిధులను మాత్రమే వ్యవసాయ యాంత్రీకరణకు సద్వినియోగంచేసుకున్నారు. ముందుచూపుతో వ్యవహరించని కారణంగా మూడు కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి రాకుండా పోయాయి. ఈ ఏడాదైనా అధికారులు, ప్రజాప్రతి నిధులు ముందుచూపుతో వ్యవహరించి ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన నిధులను ఒక ప్రణాళిక ప్రకారం సద్విని యోగం చేసుకుంటే రైతులకు మేలు జరగనుంది.

3లో

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

స్వల్పంగా మారనున్న

ఖేలో ఇండియా పథకం

- షెడ్యూల్ ప్రకటించని కేంద్ర ప్రభుత్వం
- రెండు నెలల్లో క్రీడా పాఠశాల పూర్తి
- ఆంధ్రజ్యోతితో డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: కేంద్ర ప్రభు త్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలే సత్ సంకల్పంతో ప్రారంభించిన ఖేల్ ఇండియా క్రీడల్లో స్వల్ప మార్పులు జరుగనున్నాయని డీవైఎస్ఓ జి అశోక్‌కుమార్ అన్నారు. ఈ క్రీడలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇంత వరకు ప్రకటించ లేదు. నూతన క్రీడా పాఠశాల భవనం రెండు నెల ల్లో పూర్తి కానుందంటూ ఆయన ఆంధ్రజ్యోతికిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: ఖేల్ ఇండియా క్రీడల షెడ్యూల్ వచ్చిందా?

అశోక్‌కుమార్: ఖేల్ ఇండియా క్రీడలు ఈ సంవత్సరం ఇంత వరకు రాలేదు. ఈ క్రీడలు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవి. కేంద్ర ప్రభుత్వమే షెడ్యూల్‌ను ప్రకటించాలి. ఈ నెల చివరి వారంలో క్రీడా షెడ్యూల్‌ను ప్రకటించవచ్చు. ఈ స్కీంలో ఈ సంవత్సరం కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది.

ఆంధ్రజ్యోతి: క్రీడా పాఠశాల నిర్మాణం ఎప్పుడు పూర్తి అవుతుంది?

అశోక్‌కుమార్: ప్రాంతీయ క్రీడా పాఠశాల నూతన భవనం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇండోర్ హాల్, స్విమ్మింగ్ పూల్ పూర్తయ్యాయి. అకాడమిక్ భవనం పనులు ప్రారంభం అయ్యాయి. రెజ్లింగ్, బాక్సింగ్, హాస్టల్ పనులు జరుగుతున్నాయి. అంతర్గత రహదారులు పూర్తయ్యాయి. మొత్తం మీద వచ్చే రెండు నెలల్లో క్రీడా పాఠశాలను అప్పగిస్తామని ఇంజనీర్లు తెలుపుతున్నారు.

ఆంధ్రజ్యోతి: అంబేద్కర్ స్టేడియంలోని యోగా, రెజ్లింగ్ హాల్ పనులు ఆగిపోయాయి కదా?

అశోక్‌కుమార్: స్టేడియంలోని రెజ్లింగ్, యోగా హాల్‌నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం. పాత కాంట్రాక్టర్‌ను తొలగించి నూతన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. 10 రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. వీలైనంత త్వరగా పనులు ముగించి హాల్‌ను క్రీడా శాఖ అప్పగించాలని తెలిపారు. హాల్ పూర్తయితే యోగా, రెజ్లింగ్, జూడో తదితర క్రీడల్లో శిక్షణనందించవచ్చు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మిని స్టేడియాల పరిస్థితి ఏమిటి?

అశోక్‌కుమార్: గతంలో ఉమ్మడి జిల్లాలో నిర్మించ తలపెట్టిన అన్ని మిని స్టేడియాలు దాదాపు పూర్తయ్యాయి. కరీంనగర్ జిల్లాలో కొత్తగా చొప్పదడిలో మానకొండూర్ మండలం ఎల్ఎండీ కాలనీల్లో కొత్తగా మిని స్టేడియాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. సాట్స్ ఎండీ నుంచి అనుమతి రాగానే ఈ స్టేడియాల నిర్మాణం ప్రారంభిస్తాం. ప్రత్యేకించి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో అభివృద్ధి పనులను చేపడుతున్నాం. క్రీడా పాఠశాల విద్యార్థులు ఉంటున్న అకామిడేషన్‌ను కూడా అభివృద్ధి చేయనున్నాం.



పరిగెడితే... పతకాలే...

కరీంనగర్ స్పోర్ట్స్: అథ్లెటిక్స్‌లో ఈ విద్యార్థుల ప్రతిభకు తిరుగులేదు. కృషి.. పట్టుదలతో ఎంచు కున్న క్రీడలలో రాణిస్తున్నారు. అథ్లెటిక్స్‌లో సత్తాచాటాలన్న వారి మక్కువను ఏ ఆటంకాలు అడ్డుకోలేదు. ప్రతికూల పరిస్థితులలో, ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని... జిల్లా క్రీడాశాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు శిక్షణలో ప్రత్యేక మెళకువలను సాధించి రాష్ట్ర జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటూ ప్రతిభ చాటుతూ పలువురి ప్రశంసలందుకుంటున్నారు జిల్లా కేంద్రానికి చెందిన ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌పై మక్కువ పెంచుకొని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్నారు. వీరిలోని ప్రతిభను గుర్తించిన క్రీడా శాఖ అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు వీరికి ప్ర త్యేక శిక్షణను అందిస్తున్నారు. ఫలితంగా ఈ వి ద్యార్థులు వేగం, చురుకుదనం, సమతాస్థితి, కండరబలం, కదలికల సమన్వయంతో కూడుకొన్న నైపుణ్యవంతమైన శక్తి ప్రదర్శనలు చేస్తున్నారు. అథ్లెటిక్స్‌లోని 100 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్‌రన్స్, హర్డిల్స్, హైజంప్, లాంగ్‌జంప్ లాంటి అంశాలలో ప్రత్యేకతను చాటుతూ మెరికలాంటి క్రీడాకారులుగా ఎదుగుతున్నారు. క్రీడా పాఠశాలకు చెందిన ఎస్ అయ్యప్ప, వై తమ్ములునాయుడు, ఎల్ నాయుడు, బి సంగీత, ఎన్ మధు, ఈ శ్రీనివాస్, ఎన్ కాత్యాయినిలు ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధిస్తూ పలువురి మన్ననలను, ప్రశంసలను అందుకుంటున్నారు. అంతర్జాతీయ పోటీలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.



జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాను...

బి సంగీత, జాతీయ స్థాయి క్రీడాకారిణి

ఇంతవరకు ఐదు జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాను.గత సంవత్సరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ఒక బంగారు, రెండు క్యాంస్య పతకాలను సాధించా ను. అథ్లెటిక్స్‌లోని వివిధ మెళకువలు, పద్ధతులలో శిక్షణ పొందుతున్నా ను. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం శిక్షణలో పాల్గొంటున్నాను. ముందు మరింత ప్రతి భ చాటేందుకు శిక్షణ పొందుతున్నాను.



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను...

ఎస్ అయ్యప్ప, జాతీయ క్రీడాకారుడు

అంబేద్కర్ స్టేడియంలో నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాను. దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు పతకాలను, రెండు కాంస్య పతకాలను సాధించాను. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖేలో ఇండియా పోటీలో ఉత్తమ అథ్లెట్‌గా అవార్డు అందుకున్నాను.



అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

- ఎన్ మధు, జాతీయ క్రీడాకారిణి

రెండు సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. 5 రాష్ట్ర స్థాయి, రెండు సబ్‌జూనియర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించాను. ప్రతి రోజు శిక్షణలో పాల్గొంటున్నాను. మున్ముందు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలన్నదే నా లక్ష్యంగా ముందుకు సాగుతున్నాను.



జాతీయ క్రీడాకారులను ప్రభుత్వం ఆదరించాలి..

ఈ శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు

సబ్ జూనియర్స్, అండర్ 14 రాష్ట్ర, జాతీయ స్థాయి పాఠశాలల క్రీడల్లో పాల్గొన్నాను. దేశంలోని రాంచీ, కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించాను. రాష్ట్ర స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్‌లో అనేక పతకాలను సాధించి జిల్లా పేరును నిలిపాను. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరించాలి.



అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేస్తా..

వై తమ్ములునాయుడు, జాతీయ క్రీడాకారుడు

5 సంవత్సరాలుగా అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను. నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ శిక్షణతో జాతీయ క్రీడాకారుడిగా ఎదిగాను. దాదాపు నాలుగు జాతీయ స్థాయి, 5 రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించాను. అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర క్రీడా పతకాన్ని ఎగుర వేసే లక్ష్యంగా ప్రతి రోజూ అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నాను.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు

● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

ఉన్నత పాఠశాలలకు నేరుగా క్రీడా నిధులు అందించాలి

- ఎ హన్మంతు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు క్రీడా నిధులను నేరుగా ప్రభుత్వం అందించాలి. ప్రతి సంవత్సరం ఈ నిధులను గ్రంథాలయం, సైన్స్‌లాబ్ నిధులతో కలుపడం వల్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు క్రీడలకు సరిపడే అందించడం లేదు. దీంతో నిధులు లేక పాఠశాలల్లో సరైన క్రీడా పరికరాలను కొనుగోలు చేయలేకపోతున్నారు. ఫలితంగా విద్యార్థులు క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడ్ చేయాలి. ఇందుకు అవసరమైన జీఓను ప్రభుత్వం విడుదల చేసినప్పటికి ఫలితం లేకుండా పోయింది. గతంలో నిర్వహించినట్లు నెల నెల ప్రమోషన్లను ప్రవేశ పెట్టాలి. జిల్లాలోని వందకు పైగా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులన్నింటిలో పీఈటీలను వెంటనే నియమించాలి. మైదానాలు లేని అన్ని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపును రద్దుచేయాలి. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండేలాచర్యలు తీసుకోవాలి. అప్పుడే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోను మంచి శిక్షణను అందించవచ్చు. పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా స్థాయి క్రీడల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలి.



ఉద్యోగి వాయిస్

వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట

● జిల్లాకు రూ. 7.14 కోట్ల నిధుల కేటాయింపు ● 115 ట్రాక్టర్లకు రూ.4 కోట్ల సబ్సిడీ

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వ్యవసాయ యాంత్రీకరణకు పెద్ద పీట వేస్తోన్న ప్రభుత్వం జిల్లాకు ఈ ఏడాది రూ. 7.14 కోట్ల నిధులను కేటాయించింది. సకాలంలో ఈ నిధులను సద్వినియోగం చేసుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగితేనే రైతులకు ప్రయోజనం చేకూరనుంది. గత ఏడాది జిల్లాకు కేటాయించిన నాలుగు కోట్ల రూపాయల ని



ధుల్లో కేవలం ఒక కోటి నిధులను మాత్రమే వ్యవసాయ యాంత్రీకరణకు సద్వినియోగం చేసుకున్నారు. ముందుచూపుతో వ్యవహరించని కారణంగా మూడు కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి రాకుండా పోయాయి. ఈ నిధుల్లో నాలుగు కోట్ల రూపాయల నిధులను 115 ట్రాక్టర్లకు కేటాయించారు. 26 లక్షల రూపాయలు చిన్న ట్రాక్టర్లకు, రూ.62.50 లక్షలు ఐదు వరికోత యంత్రాలకు, 40 లక్షలు రెండు వరి నాటు యంత్రాలకు, మూడు కొయ్యల నాగళ్లు, తైవాన్ స్ప్రేయర్లు తదితర పరికరాలు 50 శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు నిధులను కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 11,047 మంది రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం నిధులను కేటాయించింది. వీటిని జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని బట్టి ఆయా మండలాలకు యంత్రాలను కేటాయించాల్సి ఉంది. కేటాయింపులు జరిపిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద జిల్లాకు 60 లక్షల నిధులు కేటాయించగా, వీటిని సబ్సిడీ ట్రాక్టర్లకు వినియోగించాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు ఒక్కో మండలానికి ఒక ట్రాక్టర్ కేటాయించగా, అదనంగా పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాలకు ఒక్కో ట్రాక్టర్‌ను కే టాయించారు. వీటిని మంజూరు చేసేందుకు దరఖాస్తులు స్వీకరించారు. దాదాపుగా లబ్ధిదారుల ఎంపిక పూర్తయినట్లు సమాచారం. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలు, ఓసీలకు అందరికీ 50 శాతం సబ్సిడీ ఇస్తున్నారు.

పెద్ద ట్రాక్టర్లకే పెరుగుతున్న డిమాండ్

పదిహేను సంవత్సరాలుగా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో సబ్సిడీ రెండు లక్షల రూపాయలకు మించకుండా ఇచ్చారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం కింద 50 శాతం సబ్సిడీని కల్పిస్తూ, పెద్ద ట్రాక్టర్లను అందజేస్తోంది. సగం ధరకే ప్రభుత్వం ట్రాక్టర్లు ఇస్తుం డడంతో వాటికి డిమాండ్ బాగా పెరిగింది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు సిఫారసు చేసిన వారికే ట్రాక్టర్లను మంజూరు చేస్తున్నారు. మొదటి ఏడాది ఫోర్ వీల్ ట్రాక్టర్లు ఇవ్వగా, అవి కేవలం పొలాలు దున్నడానికే పనికి వచ్చాయి. బయట ఉపయోగించుకునేందుకు అవకాశం లేకపోవడంతో ప్రభుత్వం ఆ తర్వాత ఏడాది నుంచి జనరల్‌గా ఉపయోగించే ట్రాక్టర్లను అందజేస్తోంది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు కేటాయించిన నిధుల్లో అత్యధిక శాతం పెద్ద ట్రాక్టర్లకే కేటాయించారు. 115 ట్రాక్టర్లలో ఒక్కో మండలానికి ఎనిమిది నుంచి తొమ్మిది ట్రాక్టర్లు రానున్నాయి. మండలాల వారీగా ఇంకా కేటాయింపులు జరగలేదు. జిల్లాలో ఉన్న ఎమ్మె ల్యే లను అధికారులు కలిసి కేటాయింపులు చేసే అవకాశాలున్నాయి. ఇప్పటి నుంచే పలువురు సబ్సిడీ ట్రాక్టర్లను దక్కించుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.

గత ఏడాది రూ. 3 కోట్ల నిధులు వాపస్

గత ఏడాది జిల్లాకు నాలుగు కోట్ల రూపాయల నిధులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు కేటా యిస్తే, కేవలం ఒక కోటి నిధులు మాత్రమే సద్వినియోగం చేసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కొరవడం, ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో హుటాహుటిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో గడువు ముగిసే లోపు లబ్ధిదారులను ఎంపిక చేయలేక పోయారు. దీంతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. జిల్లాల పునర్విభజనకు ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రభుత్వం 34 కోట్ల వరకు కేటాయించగా, మొదటి విడతగా 8 కోట్ల నిధులు విడుదల చేయ డంతో ఆ మేరకు పెద్ద ట్రాక్టర్లను ఇచ్చారు. అక్టోబర్‌లో జిల్లాల పున ర్విభజన జరగడంతో నిధుల విడుదలలో జాప్యమైంది. అప్పుడు జిల్లాకు నాలుగు కోట్ల నిధులు కేటాయించి, కోటి నిధులను విడుదల చేయడంతో వాటికి మాత్రమే కేటాయింపులు చేసి ట్రాక్టర్లను మంజూరు చేశారు. చివరలో ఆ మూడు కోట్లను కూడా ట్రాక్టర్ల కోసం సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి మంజూరు



పత్రాలు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ సమయ భావం వల్ల లబ్ధిదారులను ఎంపిక చేయలేదు. దీంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. ఈ ఏడాదైనా అధికారులు, ప్రజాప్రతి నిధులు ముందుచూపుతో వ్యవహరించి ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన నిధులను ఒక ప్రణాళిక ప్రకారం సద్విని యోగం చేసుకుంటే రైతులకు మేలు జరగనుంది.

టీచర్ల నియామకం చేపట్టాలని వినతి



డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్ రామస్వామి, టీఆర్ఎస్ నేతలు

పెద్దపల్లి టౌన్ : మండలంలోని రాఘవాపూర్ పాఠశాలలో టీచర్లను నియమించి విద్యాబోధన కొనసాగించాలని డీఈవో వెంకటేశ్వర్‌రావుకు సర్పంచ్ రామస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్క లక్ష్మణ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వ పాఠశాలలో 70 మంది విద్యార్థులకుగాను ఒక్కరే ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. వెంటనే పాఠశాలకు అదనపు టీచర్లను ఏర్పాటు విద్యార్థులకు చదువు అందేలా చూడాలని జిల్లా విద్యాధికారిని కోరారు.

జగిత్యాల నుంచి జంగల్‌మహల్ దాకా
పెద్దపల్లి విప్లవోద్యమం

■ జగిత్యాల, సిరిసిల్ల పోరాటాలను పునరావృతం కానివ్వకండి ■ విరసం నేత వరవరరావు

పెద్దపల్లి కల్చరల్ : జగిత్యాల నుంచి జంగల్ మహల్‌దాకా పెద్దపల్లి విప్లవోద్యమం ప్రధాన భూమిక అని విరసం నేత వరవరరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో ఇటీవల తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్, టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోట శ్రీనివాస్‌గౌడ్ తండ్రి కోట చంద్రయ్య మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి మంగళవారం ఆయన వచ్చారు. అనంతరం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అమరుడు కిషన్‌జీ తల్లి మల్లోజుల మధురమ్మను కలిసి ఆమె ఆరోగ్యపరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం వరవరరావు విలేకరులతో మాట్లాడారు.

రాజ్యమేలుతోన్న లిక్కర్, ఇసుక మాఫీయా

ఇసుక, లిక్కర్ మాఫీయాలతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్య వహరిస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాఫియా రాజ్యాంగంగా మారిందని, పోరాటాలను అణిచివేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతూ ప్రజాస్వామిక స్వేచ్ఛను హరిస్తోందన్నారు. మావోయిస్టు ఎజెండాను అధికారంలోకి వచ్చాక అమలు చేస్తానన్న కేసీఆర్ ప్రజల మీద ఉక్కుపాదం మోపుతూ నేరేళ్ల దళితుల మీద దాడి చేయించి ఒక అప్రకటిత యుద్ధ వాతావరణాన్ని తయారు చేస్తున్నారన్నారని ఆరోపించారు. నేడు ఏ గ్రామంలోకి వెళ్లినా టీ కొట్టుకు బదులు లిక్కర్, బెల్టుషాపులు దర్శనమిస్తున్నాయన్నారు. మహిళలకు, దళితులకు రక్షణ కరువైందన్నారు. వడుకాపూర్ చంద్రమౌళి, మల్లోజుల కోటేశ్వర్‌రావు, ఆకుల భూమయ్య, సందవేని రాజమౌళి, బుర్ర చిన్నన్న, కోట లక్ష్మన్‌లు తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలతో మమేకమైనవారని గుర్తుచేశారు. నాడు బయ్యపు దేవేందర్‌రెడ్డి అమరుడైనప్పుడు ఈ ప్రాంతంలో తిరిగి గోదావరిఖనికి జార్జ్‌ఫెర్నండేజ్‌ను తీసుకువచ్చానని, మళ్లీ ఈ ప్రాంతానికి రావడానికి ప్రభుత్వమే పరోక్షంగా దోహదం చేస్తుందన్నారు. మంత్రి కేటీఆర్‌కు మరోమారు చెబుతున్న... పాత రోజులను పునరావృతం చేయకుంటే బాగుంటుందన్నారు. సిరిసిల్ల, నేరెళ్ల దళితుల మీద చేస్తున్న అణిచివేత ప్రభుత్వ దమనీతికి నిదర్శనమని ఆరోపించారు. నాడు కరీంనగర్‌లో కర్ఫ్యూ ప్రాంతంగా ఎస్పీ ఉమేష్ చంద్ర చేస్తే, నేడు ప్రజలు ఎన్నుకున్న తెలంగాణ ప్రభుత్వంలో అదే పునరావృతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జీఎస్టీని అమలు పరిచి సామాన్యులపై పన్ను పోటు వేస్తూ పెట్రోల్‌ను మినహాయించడం అంబానికి కొమ్ము కాయడమేనన్నారు. ఈ పోరాటాలను నీరుగార్చడంలో భాగమే డ్రగ్స్‌వైపు మళ్లింపని గుర్తుచేశారు. ఈ నేల మీద జరిగే ప్రతిపోరాటానికి విరసం తమ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తోందన్నారు. కోట శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి, మల్లోజుల కుటుంబానికి కానీ, విప్లవోద్యమాలకు బాసటగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంలో మల్లోజుల కోటేశ్వర్ రావు అలియాస్ కిషన్‌జీ తల్లి మధురమ్మను కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. నిజాయితీగా ఉన్న అధికారులను బదిలీలు చేయడమో, ఒత్తిడులకు గురి చేయడమో, చంపివేయడమో జరగడం మాములైందని ఆవేదన వ్యక్తంచేశారు. వాగులు లేకుండా, నదులు లేకుండా ప్రజల జీవితాలు ఎలా నడుస్తాయని, అడవులను ధ్వంసం చేస్తూ, గుట్టలను కొల్లగొడుతూ నదులల్లో ఇసుకను తోడేస్తూ, ప్రశ్నించిన ప్రజలపై ఉక్కుపాదం మోపుతున్నారన్నాని ఆరోపించారు. పొరుగునున్న దండకారణ్యంలో అక్కడి ప్రజలు స్వావలంభనతో సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలపై దాడులు ఆపాలని హితవు పలికారు. అలాగే కోట శ్రీనివాస్ కుటుంబాన్ని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నారాయణరావు, సహాయ కార్యదర్శి మాదాన కుమారస్వామి, మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్, ఈర్ల కొమురయ్య తదితరులు పరామర్శించారు.



కోట శ్రీనివాస్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న విరసం నేత వరవరరావు

టీఎస్ జెన్‌కో కార్మికసంఘాల నిరసన..

అంతర్గాం : టీఎస్ జెన్‌కో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడాన్ని నిరసిస్తూ మంగళవారం బీ థర్మల్ ఎదుట టీఎస్ జెన్‌కో కార్మికసంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు జే కృష్ణమూర్తి, జహంగీర్, సారయ్య, గడ్డం శ్రీను పాల్గొన్నారు. కోర్టు కాంగ్రెస్ నాయకులకు చెంప పెట్టులా తీర్పునివ్వడంపై కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

లక్ష్మీనగర్: బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 6 నుంచి 9వరకు నిర్వహించతలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ రిజర్వేషన్‌ల ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించే బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించాలని, చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలన్నారు. మండల కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు చేయాలని, విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ 50శాతంకు పెంచాలని, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని, కేంద్రం బడ్జెట్‌లో బీసీ సంక్షేమానికి లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం చేపట్టిన చలో ఢిల్లీలో ఈ ప్రాంతంలోని బీసీలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శంకర్ కోరారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో నాయకులు టీ రమేష్, భూమయ్య, చరణ్, రమేష్, సతీష్, శంకరయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

అంతర్గాం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సీఎం కేసీఆర్ అఖిల పక్షంతో ఢిల్లీ వెళ్లాలనే డిమాండ్‌తో రామగుండం తహసీల్దార్ కార్యాయలం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం సైతం కొనసాగాయి. ఈ దీక్షల్లో ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు పల్లె బాపు, ఉప్పులేటి శంకర్, మల్లేశ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సేవలు మరువలేనివి : సీపీ

గోదావరిఖని: పోలీస్‌సిబ్బంది సేవలు మరువలేనివని, పదవీవిరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని రామగుండం సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్ అన్నారు. మంగళవారం కమిషరేట్ పరిధిలో పని చేస్తూ పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎంఏ గఫార్, చిరంజీవిలను సత్కరించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది అందించిన సేవలు మరువలేనివని, పదవీవిరమణ పొందిన పోలీసులు ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురైన సమస్యలను కమిషనర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ రజనీకాంత్, సీపీఓ సతీష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం, నసీర్, రవి, స్వామి పాల్గొన్నారు.



పదవీవిరమణ పొందిన సిబ్బందిని సత్కరిస్తున్న సీపీ దుగ్గల్

ఎన్టీపీసీ రిజర్వాయర్ నుంచి.. మట్టి అక్రమంగా రవాణా

● పట్టించుకోని ఎన్టీపీసీ అధికారులు



ఎన్టీపీసీ రిజర్వాయర్ నుంచి తరలుతున్న మట్టి

జ్యోతినగర్ : రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు చెందిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ శివారు నుంచి మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రతి రోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని చుట్టు పక్కల ప్రాంతాలకు తరలిస్తున్నారు.

రిజర్వాయర్ చుట్టూ ప్రహరీ నిర్మించి ఒక గేటు ఏర్పాటు చేశారు. అయితే గేటు నుంచి లోపలికి వెళ్లి మరీ ట్రాక్టర్లతో మట్టిని తోడేస్తున్నారు. కొంత మంది బ్రోకర్లు ఈ మట్టి తరలింపునకు ట్రాక్టర్ యజమానులతో బేరం కుదుర్చుకుని మట్టిన జారగొడుతున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆర్ ఎఫ్‌సీఎల్ ఎరువుల ఫ్యాక్టరీ, ఇతర నిర్మాణాలకు ఇక్కడి మట్టిని వాడుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క మట్టి లోడుకు 500 నుంచి వెయ్యి రూపాయలు వసూ లు చేస్తున్నట్లు తెల్సింది. రిజర్వాయర్ ప్రాంతంలో ని త్యం సీఐఎస్ఎఫ్ జవానులు గస్తీ ఉంటుంది. తరుచూ సీఐఎస్ఎఫ్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నప్పటికీ రిజర్వాయర్ నుంచి మట్టిని యథేచ్ఛగా తరలించడంపట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో ఎన్టీపీసీ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మట్టి అక్రమ తరలింపును అడ్డుకోవాల్సి ఉంది.

ఎన్టీపీసీ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారు..

-ఆకుల రాంకిషన్, రైతు



ఎన్టీపీసీ రిజర్వాయర్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారు. రిజర్వాయర్‌కు ప్రహరీని ఒక గేటును పెట్టారు. అయితే రిజర్వాయర్ ఏరియాలో సెక్యూరిటీ సరిగా లేకపోవడంతో అదే గేటు ద్వారానే మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ట్రాక్టర్ల రాకపోకల వల్ల మట్టి రోడ్డు చెడిపోతున్నది. ఎన్టీపీసీ ఈడీ కల్పించుకొని అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలి.

'ఉద్యోగులను పర్మనెంట్ చేయడం అభినందనీయం'



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

లక్ష్మీనగర్: సీఎం కేసీఆర్ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం అభినందనీయమని ఎంప్లాయిస్ అసోసియేషన్ - 327(ఐఎన్‌టీయూసీ) మంథని డివిజన్ కార్యదర్శి సీబీ రాజు, కాంట్రాక్టు వర్కర్స్ అసోసియేషన్ - బీ2841 డివిజన్ కార్యదర్శి నాయిని ఓదెలు అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

ఈ విషయంపై శ్రావణ్ అనే యువకుడు కోర్టులో కేసు వేశారని శివాజీ దుష్ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ దుష్ప్రచారాన్ని ఉద్యోగులెవరూ నమ్మవద్దని కోరారు. కేసీఆర్ నిర్ణయంతో 20,903మంది కార్మికులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా ఐఎన్‌టీయూసీ చేస్తున్న పోరాట ఫలితంగా తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతున్నాయన్నారు. ఉద్యోగులను క్రమబద్ధీకరించిన ముఖ్యమంత్రితో పాటు మంత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో నాయకులు వెంకటరమణ, రాజేందర్, వీరాచారి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు ఉత్తమ సేవలు అందించాలి : ఎస్ఐ



ఎస్ఐ రవీందర్‌కు కేక్ తినిపిస్తున్న ఆటో డ్రైవర్స్ యూనియన్



ఆటో డ్రైవర్ల దినోత్సవ కేక్‌కట్ చేస్తున్న నాయకులు

అంతర్గాం: ఆటో డ్రైవర్లు వృత్తిపరంగా ఉన్నత సేవలు అందించాలని రామగుండం ఎస్ఐ రవీందర్ అన్నారు. మంగళవారం ఆటో డ్రైవర్ల దినోత్సవ కార్యక్రమానికి హాజరై కేక్‌కట్ చేసిన అనంతరం మాట్లాడారు. మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ప్రయాణికులను సురక్షితంగా వారివారి గమ్యస్థానాలకు చేర్చుతూ ఉత్తమ డ్రైవర్లుగా పేరు తెచ్చుకోవాలని ఎస్ఐ రవీందర్ కోరారు. రైల్వే స్టేషన్ ఏరియా ఆటో డ్రైవ ర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ ఖలీల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పైడ శ్రీనివాస్, షేక్ రజాక్, అబ్దుల్ రజాక్, యూసుఫ్, రహీం, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

లక్ష్మీనగర్: గోదావరిఖనిలో మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అమ్మ పరివార్ అనాథ ఆశ్రమంలో ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ రామగుండంశాఖ వ్యవస్థాపకుడు తానిపర్తి గోపాల్‌రావు కేక్‌కట్ చేశారు. 25కిలో బియ్యం ఆశ్రమానికి అందజేశారు. నాయకులు ఈర్ల ఐలయ్య, జే రవీందర్‌రావు, రమేష్, బానేష్, అకూసావలి, విజయ్‌కుమార్, గోపి పాల్గొన్నారు. బస్టాండ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. జాహెద్‌పాషా, శ్రీధర్, సారయ్య, కే నారాయణ, సురేష్, మొగిలి, అన్ను, రాజేశం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సింగరేణి స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం

హనుమంతరావు, డీజీఎం పర్సనల్, ఆర్‌జీ-1

ప్ర: సింగరేణి స్టేడియం నిర్వహణ ఎలా ఉంది?

జ: సింగరేణి స్టేడియం గోదావరిఖనిలోనే పెద్దది. ఇందులో క్రీడాకారుల కోసం స్విమ్మింగ్ పుల్, కొత్తగా లైటింగ్ కోసం ఐదు టవర్లు ఏర్పాటు చేశాం. చుట్టూ ఆహ్లాదం, పచ్చదనం కోసం మొక్కలు నాటాము.

ప్ర: క్రీడాకారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జ: క్రీడాకారులను సింగరేణి ఎంతో ప్రోత్సహిస్తుంది. ఉచితంగా ఆర్మీ, కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక కోసం నైపుణ్యంగల శిక్షకులచేత శిక్షణను ఇప్పించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తుంది. భవిష్యత్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

ప్ర: బాస్కెట్‌బాల్ కోర్టు శిథిలావస్థలో ఉంది. దీనిని పునరుద్ధరిస్తారా?

జ: త్వరలోనే బాస్కెట్ బాల్ కోర్టును పూర్తిగా ఆధునీకీకరిస్తాం.

ప్ర: ఏయే క్రీడా పరికరాలు అందుబాటులో ఉన్నాయి?

జ: బాస్కెట్ బాల్, వాలీబాల్, జిమ్, ఇండోర్ స్టేడియం, టేబుల్‌టెన్నిస్, క్యారమ్స్, చెస్, క్రికెట్ కిట్స్ అందుబాటులో ఉన్నాయి. కొత్తగా పిల్లల కోసం రోలర్ స్కేటింగ్, వాకర్స్ కోసం మంచి ట్రాక్ నిర్మాణం చేపట్టనున్నాం.

- కళ్యాణ్‌నగర్

విలేకరుల ఫోన్ నంబర్లు

మంథని	99854 10684
మంథని రూరల్	99854 66632
కమాన్‌పూర్	99493 05956
రామగిరి	93901 23344
ముత్తారం	95333 44401

బంగారు తెలంగాణలో భాగస్వామ్యులు కావాలి



రన్నింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మధు

కమాన్‌పూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు ప్రజల్లోకి తీసుకువెళుతూ బంగారు తెలంగాణలో భాగస్వామ్యులు కావాలని మంథని ఎమ్మెల్యే పుట్టమధు అన్నారు. హరితహారం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కలిపించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరకాల మండలంలోని కంటాత్మపూర్ గ్రామానికి చెందిన అథ్లెంటిక్స్ బుస్స తిరుపతి హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం నుంచి శనివారం ప్రారంభమైన ఉదయం హరిత రన్ మండలంలోని గుండారం గ్రామానికి మంగళవారం చేరుకుంది. తిరుపతికి స్వాగతం పలుకతూ ఎమ్మెల్యే రన్నింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలో కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనలో భాగంగా అనేక బృహోత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసి మెకల సంపత్‌యాదవ్, వైస్‌ఎంపీపీ కొట్టె భూమయ్య, కమాన్‌పూర్, రామగిరి టీఆర్‌ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు పిన్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ ఆకుల గట్టయ్య, బాద్రపు మల్లేష్, నాయకులు దాసరిరాయలింగు, పీట్ల గోపాల్, ఇనగంటి భాస్కర్ రావ్, చంద్రశేఖర్, తాటికొండ శంకర్, ఇంథియాజ్, చాట్ల గట్టయ్య, రుద్రభట్ట రఘుప్రశాద్, సుంకరి మహేశ్, కొయ్యడల సంపత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేస్తాం



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

కమాన్‌పూర్ : బీఎస్పీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ జోనల్ ఇన్‌చార్జి చందనగిరి, రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇరుగురాల జీవన్ అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుతున్న బహుజన సమాజ్‌పార్టీ విసృత స్థాయి సమావేశంలో భాగంగా కమాన్‌పూర్, కన్నాల, జూలపల్లి, పెంచికల్‌పేట గ్రామాల్లో నాయకులు పర్యటించారు. ఈ సంద్బర్బంగా ఆయా గ్రామాల్లో పార్టీ జోనల్ ఇన్‌చార్జి క్రిస్ అంభేద్కర్‌లు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఈటీవల జరిగిన బొంపల్లి, ఖాణాపూర్, జిల్లాల, నేరళ్ల సంఘటణలే ఇందుకు నిదర్శనమన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు భాస్కర్, రాజయ్య, మాచిడి శ్రీనివాస్, బీఈఎఫ్ నాయకులు కొమ్ము రాజేష్, ఇరుగురాల ప్రణిత్, సురేష్ పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

కమాన్‌పూర్ : కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనంపై టీఆర్‌ఎస్వీ నాయకులు తమ సంఘంపై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని 327(ఐన్‌టీయుసీ) జిల్లా రీజనల్ సెక్రెటరి సిరిసిల్ల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు సుధాకర్, మల్లేష్, కుమారస్వామి, రమేష్, సంతోష్, రవి ఒక ప్రకటనలో తెలిపారు. సంజీవరెడి డివిజన్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసకు రావడం వలనే కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీన ం చేసుకున్నారని అన్నారు.

రెగ్యులర్ ఎంపీడీవో నియామకం ఎప్పుడో..?

- నాలుగేళ్లుగా ఇన్‌చార్జి పాలనలో మండల వ్యవస్థ

మంథని రూరల్ : మండలంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చాల్సిన ఎంపీడీవో పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రజా వ్యవస్థ కుంటు పడుతుంది. గత నాలుగేళ్లుగా కిందస్థాయి ఉద్యోగులకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తుండటంతో ప్రజా సమస్యల పరిష్కారం మెరుగు కాకపోవడంతో గ్రామాల్లో ప్రజా సమస్యలు పెరుకుపోతున్నాయి. 2013 నుంచి ఇప్పటి వరకు ఇన్‌చార్జిల పాలనలోనే మండల పరిషత్ పాలన కొనసాగుతోంది. 2013 మే 21 నుంచి ఇప్పటి వరకు సూరింటెండెంట్లు, ఈవోపీఆర్‌డీలే ఇన్‌చార్జి ఎంపీడీలుగా కొనసాగుతున్నారు. రెగ్యూలర్ ఎంపీడీవోఓగా శ్రీధర్ 2013లో చివరి ఎంపీడీగా పని చేశారు. అప్పటి నుంచి సత్యనారాయణ, శ్రీనివాస్, ఎన్నికల సమయంలో వచ్చిన రాజారావు, పూర్ణచందర్, సత్యనారాయణ, ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో జయరావులు అందరూ ఇన్‌చార్జి ఎంపీడీవోలుగా పని చేశారు. దీంతో ఇన్‌చార్జిలుగా కొనసాగిన ఎంపీడీవోలు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడటానికి వీలు లేకపోవడం, ఈవోపీఆర్‌డీలకు ఇన్‌చార్జి ఎంపీడీవోలుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తుండటంతో ఈవోపీఆర్‌డీలకు గ్రామపంచాయాతీలపై పర్యవేక్షణ తగ్గడం జీపీ రికార్డులను పరిశీలించడానికి సమయంలో దొరకక పోవడంతో గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి కుంటు పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. 28 జీపీలు ఉండగా ఆరుగురు కార్యదర్శులే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఒక్కొక్క రిపై నాలుగు నుంచి ఐదు గ్రామ పంచాయితీలు అదనంగా ఉండటంతో వారిపై పనిభారం పర్యవేక్షణ చేయాల్సిన అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు ఉంటుండటంతో గ్రామపంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన నామమాత్రంగా జరుగుతున్నాయి. రెగ్యులర్ ఎంపీడీవోను నియమిస్తే అభి వృద్ధి వేగంగా జరుగుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



మంథని ఎంపీడీవో కార్యాలయం

రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలి

- బండ కిశోర్‌రెడ్డి, మంథని



జిల్లాలోనే పెద్ద మండలంగా ఉన్న మంథనికి రెగ్యూలర్ ఎంపీడీఓను నిమిస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. 28 గ్రామపంచాయతీల్లో కార్యదర్శుల కొరత ఉంది. గ్రామాలను పర్యవేక్షించాల్సిన అధికారికి అదనంగా ఎంపీడీవో బాధ్యతలు అప్పగిస్తుండటంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రెగ్యూలర్ ఎంపీడీఓను నియమించాలి.

గ్రామాల్లో అభివృద్ధి కంటుపడుతుంది

- ఆరెల్లి కిరణ్, వార్డు సభ్యుడు, సూరయ్యపల్లి



గ్రామపంచాయతీలకు ఒక పైపు ఇన్‌చార్జి కార్యదర్శులు ఉండటం, మరో వైపు వారిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులను మండలాభివృద్ధి అధికారులుగా నియమిస్తుండటంతో గ్రామపంచాయితీల్లో సరైన మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రజలకు కలుగడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పారిశుధ్యం లేకుండా పోయింది.

హరితహారాన్ని అగ్రభాగాన నిలుపుతున్న సింగరేణి

మంథని(రామగిరి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యం అగ్రభాగాన నిలుపడం అభినందనీయమని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం సింగరేణి సంస్థ ఆర్‌జీ-3 డివిజన్ పరిధి కోల్ కారిడార్ రోడ్డు సమీపంలోని సుమారు వంద ఎకరాల్లో లక్ష మొక్కలను నాటే కార్యక్రమాన్ని మంత్రులు తమ్మల నాగేశ్వర్‌రావు, ఈటెల రాజేందర్‌లు లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటి నైజాం కాలం నుంచి నేటి వరకు ప్రాజెక్టులు నిండని సందర్భంలో సీఎం కేసీఆర్ సంవృద్ధిగా వర్షాలు కురిసేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నుంచి పట్టణాల వరకు హరిత విప్లవం కొనసాగుతుందన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సింగరేణి చేపట్టిన చెట్ల పెంపకాల లాంటి సామాజిక బాధ్యత ఎనలేదని కొనియాడారు. మొక్కలు పెట్టడం మేకాకుండా వాటిని సంరక్షణ బాధ్యత సైతం సంస్థ తీసుకోవడం హర్షనీయమన్నారు. మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలోనే హరిత విప్లవంలో తెలంగాణ అగ్ర భాగాన ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఎవరికి వారుగా చెట్లు నాటే కార్యక్రమాన్ని తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సలహాదారుడు వివేక్ మాట్లాడుతూ.. ప్రపంచంలో చైనా, బ్రిజిల్ మాత్రమే పెద్ద చెట్లు పెంచుతున్నాయని, వాటి తర్వాత తెలంగాణలో కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టడం అందరం గర్వించ దగ్గ విషయమన్నారు. మొక్కలు నాటడం మూలంగానే సంవృద్ధిగా వర్షాలు కురుస్తాయన్న చిన్న విషయాన్ని కేసీఆర్ గుర్తించారన్నారు. ఎమ్మెల్యే పుట్ట మధు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్) చంద్రశేఖర్, ఇంచార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ అపూర్వరావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, ఉపాధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, విజయ్ బాబు, ఎస్‌వోటూ జీఎం శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారులు వీరాస్వామి, శ్రీనివాస్‌రావు, ఆర్డీవోలు పద్మయ్య, అశోక్‌కుమార్, ఏజీఎం టీవీరావు, అధికారులు శ్రీధర్, కిషన్, జగన్మోహన్‌రావు, లక్ష్మిపతిగౌడ్, నాగేశ్వర్‌రావు, సుధాకర్, హీరియా, రవీందర్, డెవిడ్, ప్రభాకర్, జేఎన్‌టీయూ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుపతిని అభినందిస్తున్న మంత్రులు

తిరుపతిని సన్మానించిన మంత్రులు

ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి హైదరాబాద్ నుంచి మంథని వరకు 250 కిలో మీటర్ల రన్ నిర్వహించిన బూస తిరుపతిని మంగళవారం మంత్రులు ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ సలహాదారుడు జి. వివేక్, ఎమ్మెల్యే పుట్ట మధు సెంటనరీకాలనీలో ఘనంగా సన్మాంచారు. ఈ సంద్బరంగా ఫ్రెండ్స్ యూత్ ఫర్ సొసైటీ వారు తిరుపతికి రూ. 25 వేలు విరాళంగా ప్రకటించగా తమ పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.50 వేలను విరాళంగా ఎమ్మెల్యే పుట్ట మధు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రేమలత, జడ్పీటీసీ సంపత్‌యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు పూదరి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ మంజుల, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యవర్గం

మంథని: స్థానిక ఆర్డీసీ డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బూడిద గణేష్, అధ్యక్షుడిగా అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా శంకర్, కార్యదర్శిగా రాజయ్య, కోశాధికారిగా ఆర్‌ఎల్‌ఎన్ రెడ్డి, సభ్యులుగా ప్రసాద్, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరి ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్ష

మంథని: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. దీక్షలో నాయకులు గాడెపు బానేష్, పోచయ్య, రాజయ్య, వెంకన్న, ఓదెలు, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్లాస్‌పూర్‌లో హరితహారం

మంథనిరూరల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావులు మంగళవారం మొక్కలు నాటారు. ప్రభుత్వ సలహాదారుడు వివేక్, ఎమ్మెల్యే పుట్ట మధు, చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, వైఎస్ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపీపీ ఏగోలపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ మూల సరోనపురుషోత్తంరెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ కమిటీ నియామకం

కమాన్‌పూర్ : మండలంలోని జూలపల్లి కాంగ్రెస్ ఎస్సీసెల్ కమిటీని నియమించినట్లు ఆ విభాగం మండల అధ్యక్షుడు మల్యాల తిరుపతి తెలిపారు. జూలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇరుగురాల ఓదెలు, ప్రధాన కార్యదర్శులుగా ఇరుగురాల పర్వతాలు, రవీందర్, ఉపాధ్యక్షుడిగా రేణికుంట్ల పర్వతాలు, కార్యదర్శులుగా రాయమల్లు, సంతోష్‌ను నియమించినట్లు తెలిపారు.

ఆర్ఎఫ్‌సీఎల్‌లో కార్మికుల సమ్మె

కోల్‌సిటీ: రామగుండం ఫెర్టిలైజర్స్ అం డ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్)లో క్వార్టర్లు మరమ్మతు చేస్తున్న దేవి కన్‌స్ట్రక్షన్స్‌లో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సమ్మెకు దిగారు. దళారీ వ్య వస్థను తొలగించాలని, పూర్తిస్థాయి వేతనా లు ఇవ్వాలని, రక్షణ చర్యలు కల్పించాలం టూ డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మె చేయడంతో ఆర్ఎఫ్‌సీఎల్ అధికారి విజయ్‌కుమార్ బంగార్ వచ్చి చర్చించారు. కార్మికులకు తగిన హామి లభించకపోవడంతో విధులు బహిష్కరించిన కార్మికులు ఎన్‌టీపీసీలోని ఏఎల్‌సీ కార్యాలయానికి వెళ్లి ధర్నా నిర్వహించారు. ఏఎల్‌సీ దేవి కనస్ట్రక్షన్ నిర్వాహకులను పిలిపించి చర్చించారు. దళారీ వ్యవస్థ తొలగించేందుకు హామీఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

ఆర్ఎఫ్‌సీఎల్ గెస్ట్‌హౌస్ టెండర్ల వివాదం

- అస్మదీయులకు టెండర్లు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నారంటూ ఆరోపణలు
- మధ్యప్రదేశ్ కాంట్రాక్టర్లకు గెస్ట్‌హౌస్‌లోనే వసతి
- కమీషన్ల వ్యవహారమే కారణమంటూ ప్రచారం



ఆర్ఎఫ్‌సీఎల్‌లోని ఇంటర్నేషనల్ గెస్ట్‌హౌస్

కోల్‌సిటీ: రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిడెట్(ఆర్ఎఫ్‌సీఎల్)లో గెస్ట్‌హౌస్ నిర్వహణ టెండర్లపై వివాదం నెలకొన్నది. ఇంటర్నేషనల్ గెస్ట్‌హౌస్, వీఐపీ ల గెస్ట్‌హౌస్‌లు, క్యాంటీన్ల నిర్వహణకై రెండేళ్ల కాలపరిమితితో ఆర్ఎఫ్‌సీఎల్ టెండర్లు ఆహ్వానించింది. రూ.79లక్షల అంచనా విలువతో 20మంది సిబ్బంది సేవలను వినియోగించుకునేందుకు టెండర్లు ఆహ్వానించారు. సోమవారం టెండర్లు దాఖలు చేసేందుకు తుది గడువుగా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో కాకుండా ఆర్ఎఫ్‌సీఎల్‌లోనే టెండర్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి గెస్ట్‌హౌస్ నిర్వహణలో అనుభవం ఉన్న కాంట్రాక్టర్లతో పాటు ఎన్‌టీపీసీ, ఇతర పరిశ్రమల్లో అనుభవం ఉన్న సుమారు పది మంది కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేశారు. కాగా ఆర్ఎఫ్‌సీఎల్‌లోని ఇద్దరు అధికారులు ఈ టెండర్ల వ్యవహారంలో జోక్యం చేసుకోవడం వివాదాలకు తావిచ్చింది.

ఒక ముఖ్య అధికారి ఒక ప్రాంతం నుంచి, మరో అధికారి మధ్యప్రదేశ్ నుంచి కాంట్రాక్టర్లను పిలిపించినట్టు తెలుస్తున్నది. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన కాంట్రాక్టర్‌కైతే నిబంధనలు తుంగలో తొక్కి నేరుగా ఇంటర్నేషల్ గెస్ట్‌హౌస్‌లోని గదిలోనే బస ఏర్పాటు చేశారు. గత నెల 30వ తేదిన సదరు కాంట్రాక్టర్ గెస్ట్‌హౌస్‌లోనే దర్జాగా బస చేసినట్టు తెలుస్తున్నది. సోమవారం టెండర్ల సందర్భంగా కొంత వివాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తున్నది. గెస్ట్‌హౌస్‌లో బస చేసిన కాంట్రాక్టర్‌కు ఆర్ఎఫ్‌సీఎల్‌లోని ఒక అధికారి పూర్తి స్థాయి అండదండలు అందించాడని కాంట్రాక్టర్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

సదరు కాంట్రాక్టర్‌కు సంబంధించి షెడ్యూల్స్, ఇతర డాక్యుమెంట్లన్నీ సదరు అధికారి వద్దే ఉంచుకున్నాడని, అధికారే తనవాహనంలో ప్లాంట్‌లోకి తీసుకెళ్లి టెండర్లు దాఖలు చేయించినట్టు తెలుస్తున్నది. దీనిపై కొందరు కాంట్రాక్టర్లు వాహనానికి అడ్డుపడే ప్రయత్నం చేయడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ టెండర్లలో పూర్తిగా కమీషన్ల వ్యవహారం ఉందని కాంట్రాక్టర్లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కొందరు అధికారులు కమీషన్లకు కక్కుర్తిపడి తమకు అవకాశం లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాగా కొంతకాలంగా ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఈ తరహా ఆరోపణలు రోజురోజుకు పెరిగిపోయాయి. ముఖ్యంగా సబ్ కాంట్రాక్టులు, మెటీరియల్ సరఫరా విషయంలో అధికారులు జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గెస్ట్‌హౌస్‌ల నిర్వహణ టెండర్ల వివాదం తెరమీదికి వచ్చింది. దీనికి సంబంధించి టెక్నికల్ బిడ్‌లను అధికారులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది. ఫైనాన్షియల్ బిడ్‌లను ఖరారు చేయాల్సి ఉంది. ఈ వివాదం స్థానికంగా పాటు ఆర్ఎఫ్‌సీఎల్‌లో భాగస్వామ్యమైన నేషనల్ ఫెర్టిలైజర్స్ దృష్టికి వెళ్లే అవకాశం ఉంది.

తీజ్ ఉత్సవం..

వైటింక్లయిన్‌కాలనీ: కాలనీలోని 39 వడివిజన్ రాజీవ్‌నగర్ తండా ప్రజలు మంగళవారం సాంప్రదాయ తీజ్ ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఉత్సవంలో భాగంగా పలువురు గిరిజన మహిళలు, యువతులు గోధుమలు, నవధాన్యాలను బతుకమ్మ తరహాలో అలంకరించి డప్పు చప్పుళ్ళ, నృత్యాల మధ్య 8ఏ గని ప్రాంగణం వరకు వెళ్ళి వనదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. తొమ్మిది రోజుల పాటు కఠోర నియమాలు, భక్తి శ్రద్ధలతో తీజ్ సంబురాలను జరుపుకోనున్నారు. ఈఉత్సవాల్లో కార్పొరేటర్ రవినాయక్, తిరుపతినాయక్, మంజానాయక్, రాజేష్‌నాయక్, లక్ష్మిబాయి, రాజిబాయి, బుచ్చమ్మలతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.



తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

సినిమా గైడ్

రాజేష్	: వాసుకి
ఊర్వశి	: గౌతమ్‌నంద
శ్రీనివాస	: నిన్నుకోరి
న్యూఅశోక	: ఫిదా

హామీలకే పరిమితమైన పట్టాలు..

- క్రమబద్ధీకరణకు నోచుకోని సింగరేణి స్థలాల్లో నివాసాలు

వైటింక్లయిన్‌కాలనీ: కాలనీ పరిధిలోని సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారి గోడును పాలకులు పట్టించుకోవడంలేదు. పట్టాలు ఇస్తామంటూ నాయకుల మాటలు హామీలకే పరిమితం అవుతున్నాయి. కాలనీ పరిధిలో సింగరేణి స్థలాల్లో క్రమబద్ధీకరణకు నోచుకోని నివాసాలు 1000కిపైగా ఉన్నాయి. తమ నివాసాలను క్రమబద్ధీకరించి తమకు పట్టాలు ఎపుడి స్తారని వారంతా ప్రశ్నిస్తున్నారు.

1990-95 మధ్య కాలంలో కార్మికుల సంఖ్య భారీగా పెరగడంతో సరిపడా క్వార్టర్లు లేక కాలనీ పరిసరాల్లోని సింగరేణి స్థలాల్లో కార్మికులకు ప్లాట్లను సింగరేణి ఇచ్చింది. 1998 సమయంలో ఓసీపీ-3 ప్రారంభంతో వెంకట్రావ్‌పల్లె, మారేడుపాక గ్రామాలకు చెందిన పలువురు సింగరేణి స్థలాల్లో షె డ్‌లు, ఇళ్ళను నిర్మించుకున్నారు. కాలక్రమేణ సంతోష్‌నగర్, హనుమాన్‌నగర్, ఇంది రానగర్, భాస్కర్‌రావునగర్, తారకరామానగర్‌లుగా అవతరించాయి. ప్రస్తుతం వీరి లో చాలా మంది రిటైర్‌మెంట్ అయిన వారే ఉన్నారు. 20ఏండ్లుగా తమ నివాస స్థ లాలపై యాజమాన్య హక్కులు లేక అభద్రతా భావనలో ఉన్నారు.

2009లో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో జీఓ నంబర్ 166 ప్రాతిపదికన గోదావరిఖని ప్రాంతంలో ఉన్న క్రమబద్ధీకరించాల ని నిర్ణయించి, క్యాబినెట్ తీర్మానం చేశారు. దశల వారిగా పట్టాలను ఇచ్చేందుకు ని ర్ణయించగా వైఎస్ గోదావరిఖనికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని మొదటి విడతలో 12వేల పట్టాలను అందజేశారు. వీటిలో గోదావరిఖనికి ప్రాంతానికి చెంది నవి మాత్రమే ఉండగా కాలనీ పరిసర ప్రాంతాల్లోని నివాసాలు లేవు. తర్వాత అటు రెవెన్యూ యంత్రాంగం, ఇటు పాలక పక్షాలు క్రమబద్ధీకరించే విషయాన్ని పట్టి ంచుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చేందుకు జీఓనం 58, 59 జారీ చేసింది. కానీ ఇక్కడి నివాస స్థలాలు సింగరేణి ఆధీనంలోని భూముల్లో ఉండడంతో క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను రెవెన్యూ అధికారులు తీసుకోలేదు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు ఇక్కడి ప్రజలకు ఇచ్చే ప్రధాన హామీ పట్టాలు ఇప్పిస్తామనే. కానీ నివాసస్థలాలను క్రమబద్ధీకరించి చేతి పట్టాలు అందడం మా త్రం ఆచరణకు నోచుకోవడంలేదు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించడంపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

24ఏళ్ల నుంచి పట్టాలివ్వలేదు..
- యాదగిరి రాయమల్లు



సంతోష్‌నగర్‌లో 24 ఏళ్ల కింద సింగరేణి ప్లాట్ ఇస్తే షెడ్ వేసుకున్నా. నేను రిటైర్ అయ్యా. ఇప్పటి వరకు నాఇంటికి పట్టాఇవ్వలేదు. నాఇంటికి నేను యజమానిని కాలేక పోయాననే దిగులు ఉన్నది.

ఎన్నికలప్పుడే పట్టాలిస్తామంటరు ..
- దొండపాటి రాంరెడ్డి



ఎన్నికలు వచ్చినప్పుడు మా ఏరియాకు వచ్చే లీడర్లు పట్టాలు ఇప్పి స్తామని చెప్పుడు తప్ప ఇంత వరకు పట్టాలు ఇప్పించింది లేదు. గోదావరిఖనిలో సింగరేణి స్థలాల్లో ఇళ్లకు చాలా వరకు పట్టాలు ఇచ్చారు. అప్పుడు కూడా మాకు పట్టాలు ఇవ్వలేదు.

ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపాలి..
- పెద్ది లక్ష్మయ్య



రెండేళ్ళ కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జాగలో ఇళ్లకు పట్టాలు ఇచ్చింది. మేము దరఖాస్తు చేస్తే సింగరేణి జాగలో ఉన్నవని తీసుకోలేదు. ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ తీసుకుంటే మాకు పట్టాలు వస్తాయి. 20ఏళ్లకు పైబడి పట్టాలు లేకుండానే ఉంటున్నాం.

'విద్యుత్ బకాయిల చెల్లింపులో పంచాయతీలకు గడువు ఇవ్వాలి'

పాలకుర్తి: గ్రామ పంచాయతీల ప్రస్తుత ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని, విద్యుత్ బకాయిలు చెల్లించాలని విద్యుత్‌శాఖ చేస్తున్న ఒత్తిడి సరికాదని పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్ అధికారులను కోరాడు. బసంత్‌నగర్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పంచాయతీలకు రావాల్సిన నిధుల విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, పంచాయతీ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు సరైన సమయంలో చెల్లించలేక పోతున్నామని తెలిపాడు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు బకాయిలు చెల్లించాలని తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత కారణంగానే సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించలేక పోతున్నామని, దీని కోసం కొంత గడువు ఇవ్వాలని ఆయన కోరాడు.

మున్సిపల్ అడిషనల్ డైరెక్టర్ పర్యటన



నైట్ షెల్టర్‌ను పరిశీలిస్తున్న వందన్‌కుమార్

కోల్‌సిటీ: మున్సిపల్ అడిషనల్ డైరెక్టర్ వందన్‌కుమార్ మంగళవారం రామగుండం కార్పొరేషన్‌లో పర్యటించారు. కార్పొరేషన్ కమిషనర్ జాన్‌శామ్‌సన్, ఎస్ఈ మల్లికార్జునుడు, ఏసీపీ శ్యామ్‌కుమార్‌లతో కార్పొరేషన్ కార్యాలయంలో పలు అంశాలపై చర్చించారు. నైట్ షెల్టర్ల నిర్మాణం, స్ట్రీట్ వెండర్ల వ్యాపారాలకు స్థలాల ఏర్పాటు, హరితహారం వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నైట్ షెల్టర్‌ను పరిశీలించారు. పనులను త్వరగతిన పూర్తి చేయాలని, నిర్మాణం ప్రారంభంకాని నైట్ షెల్టర్ల పనులు త్వరగా మొదలయ్యేలా చూడాలంటూ ఎస్ఈ మల్లికార్జునుడుకు సూచించారు. కమిషనర్ శామ్‌సన్‌తో కలిసి లక్ష్మీనగర్ ప్రాంతంలో స్ట్రీట్‌వెండర్ల జోన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రీట్‌వెండర్ల కోసం ఏర్పాటు చేయబోయే స్థలాల గురించి ఆయనకు వివరించారు. రామగుండం కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో అవినీతి చోటు చేసుకున్నదని మున్సిపల్ ఉన్నతాధికారులకు వచ్చిన ఫిర్యాదుపై కూడా వందన్‌కుమార్ విచారణ జరిపినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా డీజిల్ దుర్వినియోగం, ట్రేడ్ లైసెన్స్‌లపై ఆరా తీసినట్టు సమాచారం.

మొబైల్ ద్వారా కార్పొరేషన్ సేవలు

కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ పలు సేవలను ఇక నుంచి మొబైల్ ద్వారా స్పందించి అందించనున్నది. దీనికి కోస వెబ్‌సైట్, ఆండ్రాయిడ్ మొబైప్ యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చినట్టు కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కమిషనర్ జాన్‌శామ్‌సన్ ఒక ప్రకటనలో తెలిపారు. చెత్తనిండిపోవడం, వీధి దీపాలు వెలగక పోవడం, మురుగునీరు నిండిపోవడం, రోడ్లు ఊడవక పోవడం వంటి నిత్యం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేషన్ కార్యాలయానికి రాకుండానే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా సమస్యను నమోదు చేయగానే ఫిర్యాదు దారుడికి ఆర్జి సంఖ్య ఇవ్వడంతో పాటు సంబంధిత అధికారికి సమస్య, ఫిర్యాదుదారుడి మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ ద్వారా చేరుతుందని తెలిపారు. సమస్య పరిష్కారంకాగానే ఫిర్యాదుదారునికి సందేశం అందుతుందని పేర్కొన్నారు. అలాగే ఇంటి పన్నులు, నల్లా బిల్లులు కూడా ఈ మొబైల్ యాప్ ద్వారా తమ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చునని, దీంతో పాటు 'రామగుండంకార్పొరేషన్.ఇన్' వెబ్‌సైట్ ద్వారా కూడా చెల్లించవచ్చునన్నారు. అలాగే ఏదైనా ధ్రువపత్రం కోసం ఆర్జి చేసుకున్న వారు ఆ దరఖాస్తు ఏ స్థితిలో, ఏ అధికారి వద్ద ఉంది, ఎన్ని రోజుల్లో పూర్తవుతుందనే సమాచారాన్ని కూడా పొందవచ్చునన్నారు. వీటితో పాటు కార్పొరేషన్ అందించే సేవలు, సిబ్బంది వివరాలు, ఫోన్ నెంబర్లు తదితర సమాచారాలన్నీ లభిస్తాయని వివరించారు. యాప్ డౌన్‌లోడ్ కోసం గూగుల్ ప్లే స్టోర్ ద్వారా రామగుండంమున్సిపల్ కార్పొరేషన్ పేరుతో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

పెద్దపల్లిటౌన్	98493 53071	కాల్వశ్రీరాంపూర్	99891 70241
పెద్దపల్లి కల్చరల్	99632 42525	జూలపల్లి	94419 25691
సుల్తానాబాద్	98498 93720	ఎలిగేడు	97016 71310
ఓదెల	99890 75173	కలెక్టరేట్	83328 55866
		ధర్మారం	94408 69768

అంతంత మాత్రమే వర్షాలు

- నిండని చెరువులు, కుంటలు
- ముదురుతున్న వరినాట్లు

కాల్వశ్రీరాంపూర్: అంతంత మాత్రమే వర్షాలు కురుస్తుండటంతో చెరువులు, కుంటలు నిండక సాగునీటికోసం రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నా నామమాత్రంగా వర్షాలు పడటంతో చెరువులు, కుంటలతోపాటు వ్యవసాయ బావుల్లో కూడా నీరురాక రైతన్నలు తమ వ్యవసాయ పనులు చేసేందుకు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకు కాల్వశ్రీరాంపూర్ మండలంలో 378 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. గత నెల రోజుల క్రితం కొద్ది పాటి వర్షాలు పడటంతో మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు పత్తి, మొక్కజొన్నతోపాటు వరినార్లు పోశారు. అప్పుడప్పుడు కొద్దిపాటి వర్షం పడి నేలను మాత్రమే తడిపి పోతుండటంతో చెరువులు, కుంటల్లో నీళ్లురాక నార్లపోసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని హుస్సేన్‌మియావాగు, మానేరుతోపాటు చెరువులు, కుంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. గంగారం గ్రామపరిధిలో హుస్సేన్‌మియావాగుపై చెక్ డ్యాం కట్టడం వల్ల కాల్వశ్రీరాంపూర్‌తో పాటు చిన్నరాత్‌పల్లి, పెద్దరాత్‌పల్లి గ్రామాల రైతులకు హుస్సేన్‌మియా వాగు నీరందక గత రబీ సీజన్‌లో వందలాది ఎకరాల్లో పంటలు ఎండి, వారు ఆర్థికంగా నష్టపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో నార్లుపోసిన రైతులు నాట్లు వేసేందుకు చెరువులు, కుంటల్లో నీళ్లు లేక రైతన్నలు సాగునీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ఎస్సారెస్పీ కాలువలో ఉన్న ఈ మండలం ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములు కావడంతో ఏనాడు కాలువ నీరు సమృద్ధిగా అందిన దాఖలాలు లేవు. మండలంలో ఆయా గ్రామాల్లో రైతులు చెరువులు, కుంటలపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయ బావుల్లో నీరున్న వారు మాత్రమే నాట్లు వేస్తున్నారు. చెరువులు, కుంటలపై ఆధారపడి నారు పోసిన వారు వర్షం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.


ఎండిపోయిన ఇప్పలపల్లి చెరువు

వరినారు ముదిరిపోయింది
- తాడిచెట్టు రాజయ్య, కాల్వశ్రీరాంపూర్



నీలకంఠ చెరువు నమ్ముకొని నాకున్న వ్యవసాయ భూమిలో వరినారు పోయడం జరిగింది. పోసిన వరి నారు ముదిరిపోతుంది. వర్షం సరిగా పడక చెరువులో నీరు రాలేదు. నాట్లు వేసేందుకు ఆలోచనలో పడ్డాను.

చెరువు నిండితేనే పంటలు పండుతాయి
- రాజయ్య, కాల్వశ్రీరాంపూర్



చెరువు నిండితేనే పంటలు పండుతాయి. గత వేసవి సీజన్‌లో చెరువులో నీరులేక పంట భూములను బీడులుగా ఉంచాం. ఈ వర్షాకాలంలో వర్షాలుపడి చెరువు నిండితేనే పంటలు పండుతాయి.

కాలం పోతే బతుకు కష్టమే
- మొగిలి రాజేశం, మీర్జంపేట



వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్నం. కాలం పోతే బతుకు కష్టమే. ఎండకాలంలో నీరు లేక భూమిని బీడుగా ఉంచాను. ఈ సారి వర్షాలు పడుతాయని నారు పోయడం జరిగింది. వర్షంపడి నిండితేనే మా కడుపులు నిండేది.

రైతు మృతి

ధర్మారం : మండలంలోని కానంపల్లి గ్రామానికి చెందిన బుర్ర నర్సింగం(30) రైతు ఫిట్స్‌తో మృతి చెందాడు. నర్సింగంకు కొంత కాలం నుంచి ఫిట్స్ వస్తోంది. అయితే మంగళవారం ఉదయం నర్సింగం తన పొలానికి నీరు పెట్టడానికి వెళ్లగా ఫిట్స్ వచ్చి అక్కడికక్కడే మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ అంజాద్ తెలిపారు. శవ పంచనామా చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రైవేటు పాఠశాలలపై ఫిర్యాదు

జూలపల్లి: మండల కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాల, తేలుకుంట లోని కాకతీయ పాఠశాలలు నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకున్నా 8, 9, 10 తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు కనకట్ల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

యునిఫాం అందజేత

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల చైర్మన్ గరిడె అశోక్ మంగళవారం యునిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు పంపిణీ చేయలేదని ఆగ్రహం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన విత్తనోత్పత్తి అవగాహన సమావేశంలో రైతులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మేలైన వరి విత్తనాలను రైతుల కోసం ధూళికట్టకు 25 బస్తాలు 1010 రకం విత్తనాలను అందించారు.

నూతన విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించేందుకు వెళ్లిన అధికారులను ప్రజాప్రతినిధులు, రైతులు నిలదీశారు. ఎలాంటి సమాచారం లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని, ఆలస్యంగా వచ్చిన విత్తనాలను రైతులకు పంపిణీ చేయకుండా ఎలా జాబితాను పంపించారని నిలదీశారు. దీంతో తగు చర్యలు తీసుకోవాలని ఏడీఏ జాకీర్‌అలీ, ఏఓ డేవిడ్‌రాజును ఆదేశించారు. గ్రామపంచాతీ ఇచ్చిన తీర్మానం మేరకు చర్యలు తీసుకుంటామని ఏఓ డేవిడ్ రాజు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ బాలసాని పర్శరాములుగౌడ్, ఆవుల చంద్రయ్య, ఎంపీటీసీ మారం కొమురయ్య, ఏరువాక శాస్త్రవేత్త అరుణశ్రీ, ఏఈఓలు రమేష్, పద్మ, అనిల్‌కుమార్, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

ఓదెల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా


సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఓదెల: మండల కేంద్రంలోని ఐదో వార్డులో వారం రోజుల నుంచి విద్యుత్ అంతరాయన్ని నిరసిస్తూ మంగళవారం సీపీఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వీధివాసులు స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఇటీవల కురిసిన స్వల్ప వర్షం, గాలి వల్ల షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లలోని సర్వీస్ కేబుల్ కనెక్షన్ దగ్ధమైందని, దీంతో 15 కుటుంబాలు చీకటిలో గడుపుతున్నామని తెలిపారు. దీంతో ఏఈ రవీందర్ స్పందించి తాత్కాలికంగా విద్యుత్‌ను సరఫరా చేశారు. త్వరలోనే శాశ్వత మరమ్మతులు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలుపడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోటగిరి స్వామి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మార్క సతీష్, వీధి వాసులు శంకర్, బుడిగె స్వామి, రాములు, లక్ష్మి, పద్మ, నాగమణి, రాధ, సునీత పాల్గొన్నారు.

బీజేపీ లీగల్ సెల్ కోకన్వీనర్‌గా సంతోష్ కుమార్

ఎలిగేడు : మండలంలోని ముప్పిరితోట గ్రామానికి చెందిన చీకటి సంతోష్‌కుమార్‌ను బీజేపీ లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్‌గా నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తన నియమానికి కృషి చేసిన నాయకులు మీస అర్జున్, చంద్రశేఖర్, నారాయణస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోదాటి వెంకటరమణ, అడ్డగుంట తిరుపతిగౌడ్‌కు సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మారం ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం

ధర్మారం : ధర్మారం ఉపసర్పంచ్ సలాది చంద్రయ్యపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు గాను పెద్దపల్లి ఆర్డీవోకు మంగళవారం 11 మంది వార్డు సభ్యులు నోటీసు అందజేశారు. ఈ మేరకు గ్రామ ఉప సర్పంచ్ చంద్రయ్యపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని వార్డు సభ్యులు బెంబడి మంగ, గంధం కల్పన, తుమ్మల రాంబాబు, కాల్వల హారిక, జుర్రు ఆశవ్వ, ఈరవేని మల్లమ్మ, మేడవేని స్వప్న, దేవి మానస, బత్తిని మల్లయ్య, నార ప్రేమ్‌సాగర్, గాజుల రాజు సంతకాలు చేసిన అవిశ్వాస నోటీసును పెద్దపల్లి ఆర్డీవోకు సమర్పించారు. ఉపసర్పంచ్ సలాది చంద్రయ్య గ్రామంలో పలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ విచ్చలవిడిగా వ్యవహారిస్తున్నారని వారు పేర్కొన్నారు. పలు గ్రామపంచాయతీ సమావేశాల్లో కూడా అత్యవసరమైన ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనుల తీర్మానాలకు అడ్డుపడుతూ గ్రామాభివృద్ధికి భంగం కలిగిస్తున్నారని వారు పేర్కొన్నారు.

మోడల్ స్కూల్‌లో హరితహారం


మొక్కలు నాటుతున్న నాయకులు

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మల్యాల గ్రామ ఆదర్శ పాఠశాలలో మంగళవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు నిట్టూరి సతీష్‌శర్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, పోచాలు, రాజయ్య, వినయ్, కమల, సమ్మక్క పాల్గొన్నారు.

కళాకారులకు చీరల పంపిణీ

ఓదెల : మండలంలోని కొమిరలో మంగళవారం పల్కల బస్వారెడ్డి, రాంరెడ్డి, వాసుదేవరెడ్డి మూడు కోలాటం కళాబృందాలకు చీరలు, కోలలు పంపిణీ చేశారు. కొన్ని రోజుల నుంచి కోలాటంలో శిక్షణ పొందగా ఇటీవలనే పూర్తి చేసుకున్నారు. దీంతో కళాకారులు యునిఫాం కోసం ఫ్లైట్ ఇంజనీర్ పల్కల వాసుదేవరెడ్డి దృష్టికి తీసుకోవడంతో 50 మంది మహిళా కళాకారులకు చీరలు, కోలలు అందజేశారు.రాంరెడ్డి, మూలప్రేమ్‌సాగర్‌రెడ్డి, కాసర్ల తిరుపతి, బొడ్డుపల్లి సతీష్, రాపర్తి మల్లేశం, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నల్లగోని రాజయ్య, భాస్కర్‌రెడ్డి, వీరాంజనేయ ప్రసాద్, మూల సంపత్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మల్యాల మోడల్ స్కూల్‌లో మంగళవారం టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో 50 మంది విద్యార్థులకు సభ్యత్వం ఇచ్చనట్లు టీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు బసవత్తుల జ్ఞానేంద్రచారి తెలిపారు. నాయకులు కూకట్ల నవీన్‌యాదవ్, తేటుకుంట్ల సందీప్, ఎండీ భాషుమియా, కొండిల్ల ప్రశాంత్, ఓదెల రాజు పాల్గొన్నారు.


సభ్యత్వం తీసుకుంటున్న విద్యార్థులు

మల్లికార్జుననగర్ పాఠశాలకు విద్యార్థులొచ్చారు..


బడికి పంపాలని కోరుతున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

ఓదెల : గత మాసం నుంచి ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్న మల్లికార్జున నగర్ పాఠశాల మంగళవారం 18 మంది విద్యార్థులతో కళకళాలాడింది. అధికశాతం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపడంతో ఈ పాఠశాలలో విద్యార్థులు లేకుండా పోయారు. పాఠ్యపుస్తకాలు తీసుకొని ఇక్కడి విద్యార్థులంతా ప్రైవేటు పాఠశాలకు జంప్ అయ్యారు. ఈ విషయమై గత నెల 30న ఆంధ్రజ్యోతి ప్రధాన పత్రికలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక ఖాళీగా కూర్చున్న ఉపాధ్యాయుల పేరుతో ప్రచురితమైన కథనానికి స్పందించారు. సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంఈఓ లింగయ్య, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుడు కలిసి మంగళవారం ప్రైవేటు పాఠశాలకు తమ పిల్లలను పంపించే వారి ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. దీంతో 18 మంది విద్యార్థులు తిరిగి మళ్లీ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చారు.

రెవెన్యూ రికార్డులను సరిచేయాలి

కలెక్టరేట్: జిల్లాలోని రెవెన్యూ రికార్డులను త్వరితగతిన సరిచేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని తహసీల్దార్లతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో గ్రామస్థాయి నుంచి రెవెన్యూ రికార్డులు సరిచేయాలని, భూముల వివరాలు, 1-బీ, పహణీ, ఆన్‌లైన్ పహణీ వివరాలు తప్పులు లేకుండా చూడాలన్నారు. చనిపోయిన వారి పేర్లు పహణీలో ఉండకుండా, ఒకే సర్వే నెంబర్‌లో నలుగురు పట్టాదారులు ఉన్నట్లయితే సబ్ డివిజన్ చేయడం జరుగుతుందన్నారు. పహణీలో తప్పులు ఉన్నట్లయితే వాటిని సరిచేయాలని, పహణీ, వన్‌బీ సవరణలు చేయాలన్నారు. మ్యానువల్ పహణీ, ఆన్‌లైన్ పహణీకి సరిపోయే విధంగా సవరణలు చేయాలన్నారు. సర్వే నంబర్‌లు తప్పులు లేకుండా చూడాలని, రెవెన్యూ రికార్డులను సరిచేయాలనిన్నారు. తర్వలో ఈ పాస్‌బుక్‌లు ఇచ్చేందుకు అన్ని వివరాలు తప్పులు లేకుండా చూడాలన్నారు. అక్టోబర్ వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు ర్యాలీతో ఆహ్వానం పలుకుతున్న పార్టీ శ్రేణులు

మరమ్మతుకు నోచుకోని కట్టు కాలువ

- ఆందోళనలో రైతులు
- పట్టించుకోని పాలకులు
- స్పందించాలని వేడుకోలు


కట్టు కాలువలో పెరిగిన పిచ్చిమొక్కలు

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని మల్లయ్యకుంట నుంచి నీలకంఠ చెరువు వరకు గల కట్టు కాలువ శిథిలావస్థకు చేరుకుంది. ఈ కాలువకు మరమ్మతు చేపట్టాలని ఎన్నోసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు పందిల్ల చెరువు ద్వారా వచ్చే నీటితో మల్లయ్యకుంట నిండుతుంది. ఈ కుంట నుంచి కట్టుకాలువ ద్వారానే నీలకంఠ చెరువులోకి నీరు వస్తుంది. ఈ కట్టు కాలువ పూర్తిగా కూడుకుపోవడంతో నీలకంఠ చెరువులోకి నీరు రావడం లేదు.గత సంవత్సరం వర్షాకాలంలో కట్టు కాలువలోని షిల్ట్‌తోపాటు పిచ్చిమొక్కలు, చెట్లు పెరగడం వల్ల నీరు సరిగా నీలకంఠ చెరువులోకి రాలేదు. దీంతో మాజీ ఉపసర్పంచ్ జూకంటి అనిల్ తన సొంత ఖర్చులతో కూలీల ద్వారా పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సంవత్సరం మళ్లీ కట్టు కాలువలో పిచ్చిమొక్కలు, చెట్లు పెరిగాయి. ఈ వర్షాకాలంలో కట్టుకాలువలో పిచ్చిమొక్కలు తొలగించి మరమ్మతులు చేయకుంటే నీలకంఠ చెరువుతోపాటు దామన్నకుంట, అయ్యగార్ల కుంట తదితర కుంటల్లోకి నీరు వచ్చే పరిస్థితి లేదు. మల్లయ్య కుంట నుంచి నీలకంఠ చెరువు వరకు ఉన్న కట్టు కాలువ ఇళ్ల మధ్యలో ఉండటం వల్ల గృహాల్లోని చెత్తచెదారంతోపాటు అనవసరమైన వస్తువులు కట్టుకాలువలో వేస్తున్నారు. ఈ కాలువ నిండా షీల్ట్ నిండి ఉండటం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసినా నీలకంఠ చెరువుకు మల్లయ్యకుంట నుంచి వచ్చే నీరు వృథాగా పోనుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టుకాలువకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



- అనిల్, మాజీ ఉపసర్పంచ్, కాల్వశ్రీరాంపూర్

గత సంవత్సరం సొంతంగా పది వేల రూపాయలు ఖర్చు పెట్టుకొని కట్టుకాలువలోని పిచ్చిమొక్కలు, ముళ్ల కంచె తొలగించా. మళ్లీ పిచ్చిమొక్కలు పెరిగాయి. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి కట్టుకాలువ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి.

ఎందరో అధికారులకు విన్నవించాం



- పాల రాజేశం, రైతు, కాల్వశ్రీరాంపూర్

మల్లయ్యకుంట నుంచి నీలకంఠ చెరువులోకి వెళ్లే కట్టుకాలువ షీల్ట్, పిచ్చిమొక్కలతో నిండిపోతున్నది. దీంతో ఈ కాలువ ద్వారా నీలకంఠ చెరువులోకి సరిగా నీరు రావడంలేదు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులకు విన్నవించినా స్పందన లేదు.

ఆధార్ సవరణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి


ఆధార్‌కార్డు అప్‌డేట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

కలెక్టరేట్ : పెద్దపల్లి హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్‌కార్డుల తప్పుల సవరణ కేంద్రాన్ని మంగళవారం ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆధార్‌కార్డులో జరిగే తప్పులను సవరించుకునే వెసులుబాటును ఈ పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం కల్పించిందని, దీనిని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆధార్‌కార్డు సవరణను ఆన్‌లైన్‌లో ఎలా చేయాలో కంప్యూటర్ ద్వారా పరీక్షించారు. అనంతరం కేంద్రంలో ఆధార్‌కార్డుల్లో తప్పుల చేసుకున్న వారికి ఎన్‌రోల్‌మెంట్ ప్రతులను అందించారు. ఇందులో పేరు, వయసు, పుట్టిన తేదీ, చిరునామా, మొబైల్ నెంబర్, ఈ మెయిల్, స్త్రీ, పురుషులు, ఫోటో, వేలిముద్రలు, కనుపాపలను సవరించుకోవచ్చన్నారు. దేశంలో రైల్వే డిపార్ట్‌మెంట్ తర్వాత అతి పెద్ద డిపార్ట్‌మెంట్ పోస్టాఫీసేనని అన్నారు. దీనికి 25 రూపాయలు మాత్రమే చెల్లించాలని, ఎన్‌రోల్‌మెంట్ కార్డు కావల్సిన వారు 10 రూపాయలను అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. 5, 15 సంవత్సరాలు దాటిన పిల్లల బయోమెట్రిక్ వివరాల మార్పులు ఉచితంగా చేస్తారన్నారు. 200 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్టల్ డిపార్ట్‌మెంట్ సెల్ ఫోన్ వచ్చినప్పుడు కాస్త కళ తప్పిందని, ప్రస్తుతం పోస్టాఫీసులో సేవింగ్, ఆర్‌డీ, సుకన్య సమృద్ధి పథకంతో ప్రజలకు చేరువవుతుందన్నారు. పోస్టల్ అధికారి పండరి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న హెడ్ పోస్టాఫీసును ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌గా చేయడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. త్వరలో బ్యాంకు పనులను పూర్తి చేస్తామన్నారు. ఏఎస్‌పీ వరప్రసాద్, ఐపీఓ నాకెలో రెస్తో, పోస్ట్‌మాస్టర్ సయ్యద్ సమిలుల్లా, మహేందర్, సంజీవరెడ్డి, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి


ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

కలెక్టరేట్ : విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి ఆర్డీఓ అశోక్‌కుమార్‌కు మంగళవారం ఏబీవీపీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఏబీవీపీ నాయకుడు మందపల్లి సాయిరాం మాట్లాడుతూ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతునారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో మెస్ డిపాజిట్లు లేకుండానే అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. ఇంటర్‌మీడియట్ అడ్మిషన్లను ఆన్‌లైన్‌లోనే జరిపించి, ప్రభుత్వ కళాశాలలకు న్యాయం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు సాగర్, సుమంత్, అజయ్, రవి తేజ, మహేశ్, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కల్యాణ వైభోగమే

కళ్యాణ్‌నగర్ : రెండు నెలల విరామం తరువాత శ్రావణంలో పెళ్లి సందడి మొదలైంది. బుధవారం నుంచి ముహూర్తాలు ఉండడంతో కల్యాణ వైభోగానికి తెరతీసింది. శ్రావణ మాసం ఆరంభం తరువాత బుధవారం నుంచి మంచి ముహూర్తాలు ఉండడంతో పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు, కర్ణవేదనలు జరిపించడానికి చాలా మంది సిద్ధమయ్యారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏ గల్లీ చూసినా పచ్చని పందిళ్లతో కళకళలాడుతున్నాయి. గత ఏప్రిల్ 21న ముహూర్తాలకు తెరపడగా ఆషాఢమాసం రావడంతో రెండు నెలల తరువాత మళ్లీ ముహూర్తాలు రావడంతో గతంలో వరపూజలు చేసుకున్న వారు వివాహాలు చేసుకుంటున్నారు. ఈ ముహూర్తాలతో బ్యాండ్ కళాకారులు, పూల దుకాణాలు, టెంట్‌హౌస్‌లు, టాక్సీలు, కంగన్‌హాల్స్, బట్టలషాపులు, స్టీల్ సామాను షాపులు బిజీగా మారాయి. మరో పక్క పెళ్లిమండపాల అలంకరణకు ఉపయోగించే పూల ధరలు పెరిగాయి. మూర పూలు కూడా కొనుగోలుకు కష్టంగా మారింది. కూరగాయాల ధరలు పెళ్లి వారిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. శ్రావణ మాసం కావడంతో ఎక్కువ మంది శాఖాహారానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మొత్తంగా శ్రావణ మాసంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం పెళ్లిశోభతో కళకళలాడుతుంది.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	70.00	79.00
విత్‌స్కిన్	110.00	115.00
స్కిన్‌లెస్	140.00	150.00
బోన్‌లెస్	260.00	300.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

నేరెళ్ల ఘటన బాధితులకు బెయిల్ మంజూరు

కరీంనగర్ క్రైం/లీగల్/సిరిసిల్ల: ఇసుక లారీలను దహనం చేశారనే కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఎనిమిది మందికి మంగళవారం కరీంనగర్ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దీంతో వారు బుధవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

జూలై 2న జిల్లెల్ల వద్ద ఇసుక లారీ ఢీకొని ఎరుకల భూమయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన ఆయన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆరు ఇసుక లారీలను దహనం చేసి మరి కొన్నింటిని ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పోలీసులు కొందరిని బాధ్యులుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. అందులో ఎనిమిది మందిని జూలై 4న అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారణ చేపట్టి 9న కోర్టులో హాజరుపర్చారు. అదేరోజు కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. అయితే తీవ్ర గాయాలున్న కారణంగా జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ ఆ ఎనిమిది మందిని రిమాండ్‌కు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో సిరిసిల్ల పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల

నేడు జైలు నుంచి విడుదల

అనంతరం కోర్టు ద్వారా మళ్లీ జైలుకు తరలించారు. అనంతరం బాధితులు పసుల ఈశ్వర్, చీకోటి శ్రీనివాస్, చెప్యాల బాలరాజు, బోల హరీశ్, గంధం గోపాల్, బాణయ్య, గణేశ్, బత్తుల మహేశ్‌లను చికిత్స కోసం జైలు సూపరింటెండెంట్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు వారాలపాటు చికిత్స అనంతరం జైలుకు తరలించారు. ఈ ఘటనపై పలు పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నేతలు, విరసం నేత వరవరరావు బాధితులను పరామర్శించి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. కాగా బాధితుల తరపున బెయిల్ కోసం దరఖాస్తు చేయగా మంగళవారం షరతులతో కూడిన బెయిల్ కరీంనగర్ కోర్టు మంజూరు చేసింది. ఒక్కొక్క వ్యక్తి రూ.10 వేల వంతున ఇద్దరి పూచీకత్తును సమర్పించాలని, నెల రోజులపాటు వేములవాడలో ఉండాలని, వేములవాడ వదిలి ఎక్కడికి వెళ్లరాదని, వారంలో రెండు రోజులు బుధ, ఆదివారాల్లో స్థానిక పోలీసు ఠాణాలో హాజరుకావాలని, అత్యవసర పరిస్థితుల్లో వేములవాడ నుంచి పోయేందుకు కోర్టు అనుమతి పొందాలని షరతులను విధించింది. ఈ మేరకు కరీంనగర్ కోర్టు బెయిల్ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం రాత్రి వరకు బెయిల్ మంజూరి కాపీలు జైలుకు అందకపోవడంతో వారిని బుధవారం విడుదల చేయనున్నారు. కరీంనగర్ కోర్టు ఇచ్చిన బెయిల్ మంజూరు పత్రాలు సిరిసిల్ల కోర్టుకు అందిన తర్వాత పూచీకత్తును సమర్పించిన తర్వాత ఆ పత్రాలు కరీంనగర్ జైలుకు అందితేనే విడుదల అవుతారు. ఈ ప్రక్రియ అంతా ముగిసే సరికి బుధవారం సాయంత్రం కావచ్చని అధికారులు తెలిపారు. కాగా నేరెళ్ల, రాంచంద్రాపూర్, జిల్లెల్ల గ్రామాలకు చెందిన బాధితులకు కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

గల్ఫ్ నుంచి
స్వగ్రామానికి చేరిన మృతదేహం



శవ పేటిక వద్ద రోదిస్తున్న బంధువులు

గంభీరావుపేట: మండలంలోని నాగంపేట తండాకు చెందిన భూక్య శంకర్ మృతదేహం గల్ఫ్ నుంచి మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. శంకర్ మస్కట్‌లో జూలై 5న గుండెపోటుతో మృతి చెందాడు. 26 రోజులకు గల్ఫ్ నుంచి స్వగ్రామమైన నాగంపేటకు మృతదేహం చేరింది. రెండేళ్ల క్రితం కంపెనీ వీసాపై రూ.2 లక్షలు అప్పు చేసి శంకర్ గల్ఫ్ వెళ్లాడు. కంపెనీలో చాలీచాలనీ జీతం ఉండడంతో ఏడాది కిందటే శంకర్ కంపెనీ విడిచి బయట పనిచేస్తున్నాడు. గల్ఫ్‌లో పని సరిగా లేక ఇక్కడ చేసిన అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో శంకర్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఉన్నట్టుండి ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు మృతి చెందాడు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని గల్ఫ్ దేశ ప్రతినిధితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా తెప్పించడానికి కృషి చేశారు. మృతుడికి భార్య లలిత, కూతురు సంజన, కొడుకు తిరుపతి ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

ప్రమాదవశాత్తు ఒరిస్సా కూలీ మృతి

మంథని (రామగిరి): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం బోర్ వేస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఒరిస్సాకు చెందిన ఉమాగౌడ్(31) అనే కూలీ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బోరు వేస్తుండగా మిషన్ ఆపరేటర్ రామకాంతుల రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి అజాగ్రత్తగా డ్రిల్‌ను స్పీడ్‌గా పైకి ఎత్తడంతో అక్కడే పని చేస్తున్న ఉమాగౌడ్ ఛాతీపై బరువు గల పైప్ రాడ్ పడటంతో కింద పడిపోయాడు. దీంతో తోటి కూలీలు హుటాహుటిన పెద్దపల్లి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోలో నుంచి కిందపడి వృద్ధురాలి మృతి

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ (60) అనే వృద్ధురాలు వంకాయగూడెం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటమ్మ కరీంనగర్ నుంచి మొలంగూర్‌కు ఆటోలో వస్తుండగా ఆటోలో నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంకటమ్మను హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏటీఎం మోసం...
● రూ.50 వేలు డ్రా

కరీంనగర్ క్రైం: కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన ములుగూరు రాములు అనే రిటైర్డ్ ఉద్యోగి ఏటీఎం కార్డును మార్చిన గుర్తు తెలియని వ్యక్తి అతని ఖాతాలోని రూ.50 వేలు డ్రా చేశాడు. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తిపై కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. రాములు మంగళవారం తన ఏటీఎం కార్డును తీసుకుని మంకమ్మతోటలోని ఎస్‌బీహెచ్ ఏటీఎంకు వెళ్లాడు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి ఏటీఎంలో నుంచి డబ్బులు డ్రా చేస్తున్నట్లు నటించాడు. దీనిని గమనించని రాములు తన ఏటీఎం కార్డుతో జీతం డబ్బులు డ్రా చేయటానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న ఆ వ్యక్తి తను సహాయం చేస్తున్నట్లు నటించి రాములు కార్డును తారుమారు చేశాడు. ఇది గమనించని రాములు ఏటీఎంలో డబ్బులు రాలేదని భావించి ఇంటికి వెళ్లిపోయాడు. కొంతసేపటి తరువాత అనుమానంతో ఖాతాను పరిశీలించగా రూ.50 వేలు డ్రా అయినట్లు గుర్తించి లబోదిబోమన్నాడు. దీంతో రాములు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మద్యానికి బానిసైన సింగరేణి కార్మికుడు గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి మండలంలోని రత్నాపూర్ శివరాంనగర్‌లో పేపర్‌బాయ్‌గా పని చేసే ఓ బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



శంకరయ్య మృతదేహం



నిరీక్షన్ మృతదేహం

కోల్‌సిటీ: గోదావరిఖని అడ్డగుంటపల్లిలో నివాసముండే నాంపల్లి శంకరయ్య(55) సోమవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. ఆర్‌జీ-1 పరిధిలోని జీడీకే 2 ఇంక్లైన్‌లో పనిచేసే శంకరయ్య గత కొంత కాలంగా మద్యానికి బానిస కావడంతో పక్షవాతం వచ్చింది. విధులకు వెళ్లకపోవడంతో సింగరేణి నోటీసు పంపింది. ఈ మధ్యకాలంలో శంకరయ్య మానసిక పరిస్థితి బాగా లేక భార్య గంగమ్మను బండలతో కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతుండడంతో ఆమె హైదరాబాద్‌లో ఉన్న తన కొడుకు వద్దకు రెండు నెలల క్రితం వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న శంకరయ్య మనోవేదనతో రాత్రి ఇంటిపై ఉన్న సిమెంట్ పిల్లర్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన చుట్టు పక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. వన్‌టౌన్ ఎస్ఐ దైవయ్య, ఏఎస్ఐ శారద ఘటన స్థలానికి చేరుకుని శంకరయ్య భార్య నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

శివరాంనగర్‌లో బాలుడి..

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి శివరాంనగర్‌లో చిప్పకుర్తి నిరీక్షన్(14) అనే బాలుడు ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శంకర్‌యాదవ్ తెలిపారు. నిరీక్షన్ పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాడని, అతని వద్ద ఉన్న డబ్బుల కోసం ఏజెంట్ రాజు వేధించడంతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తల్లి స్వరూప ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తూకంలో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్
● కిలో బాటు.. తూకం 700గ్రాములు

జమ్మికుంట: తూకంలో మోసం చేస్తూ పోలీసులకు చిక్కాడు ఓ వ్యక్తి. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం పూర్ణచందర్ అనే వ్యక్తి ఆటో ట్రాలీలో దానిమ్మకాయలు అమ్ముతూ ఉంటాడు. రోజులాగే కిలో రూ.50లు అంటూ విక్రయిస్తున్నాడు. తూకంపై అనుమానం వచ్చిన వినియోగదారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కిలో బాటును మరో చోట తూకం వేసి చూడగా, 700 గ్రాములు చూపించడంతో వెంటనే అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తూకంలో ఎవరైన మోసానికి పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



పూర్ణచందర్ అరెస్ట్‌ను చూపిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

బంధువులను చూడడానికి ఆసుపత్రికి వెళ్లి ఒకరి మృతి

కరీంనగర్ క్రైం: కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బంధువులను చూడటానికి వెళ్లిన చెల్లోజు మురళీకృష్ణ(35) ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృతి చెందాడని కరీంనగర్ రెండో ఠాణా పోలీసులు తెలిపారు. మూర్ఛ లేదా గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని మృతుడి భార్య చెల్లోజు రమ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చొప్పదండిలో గంజాయి పట్టివేత



అరెస్టు చూపుతున్న సీఐ రమేశ్

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలో గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కరీంనగర్ అశోక్‌నగర్‌కు చెందిన సయ్యద్ చాంద్(25) మంగళవారం స్కూటర్ (ఏపీ15డి3240)పై చొప్పదండి వైపు వస్తుండగా గుమ్లాపూర్ క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేయగా అరకిలో గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని చాంద్‌ను అరెస్టు చేసినట్లు సీఐ రమేశ్ తెలిపారు. తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బందిని అభినందించారు. వారికి రివార్డులు అందజేయనున్నట్లు సీఐ తెలిపారు. కొత్తగూడెం జిల్లా నుంచి తక్కువ ధరకు చాంద్ గంజాయి కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో విక్రయిస్తున్నాడని సీఐ తెలిపారు.

అత్యాచార యత్నం.
నిందితుడి అరెస్టు

మల్లాపూర్: మూడు రోజుల క్రితం ఓ బాలికపై అత్యాచార యత్నం చేసిన దాసరి పృథ్వీరాజ్ (19) అనే యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మొగిలిపేటలో బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారయత్నం చేసినట్లు తెలిపారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు.

విదేశాలకు పంపిస్తానని మోసం
● కేసు నమోదు

కరీంనగర్ క్రైం: విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసిన కేసులో కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డకు చెందిన ఖజాజలాలొద్దీన్, అజ్మత్‌పురకు చెందిన షేక్ బురాన్‌లపై చీటింగ్ కేసు నమోదు చేశామని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. అజ్మత్‌పురకు చెందిన మోయినొద్దీన్‌తో పాటు మరో ఇద్దరి వద్ద రూ.2.20 లక్షలు తీసుకుని మారిషస్‌కు పంపిస్తామని నమ్మబలికాడు. నెలలు గడుస్తున్నా విదేశాలకు పంపించకుండా ఇచ్చిన డబ్బులు తిరిగి చెల్లించక పోవడంతో వారు మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తాం

● ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ● మానేరుపై వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక మంత్రి ఈటలతో కలిసి శంఖుస్థాపన

ముత్తారం: తమది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తామని ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద మానేరు నదిపై నిర్మించనున్న వంతెనలే అందుకు నిదర్శనమని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని ఖమ్మంపల్లి సమీపంలోని మానేరు నదిపై రూ.50 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో కలిసి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మానేరు నదిపై రెండు వంతెనలు నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. ఈటల ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు తమ శాఖ నుంచి రూ.283 కోట్లను అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వాలు జీవోలు మాత్రమే ఇచ్చాయని, మంజూరైన నిధులను కూడా ఖర్చు చేయలేని దుస్థితిలో పాలించాయన్నారు. ఆరు సాగునీటి ప్రాజెక్టులకు ఫారెస్టు క్లియరెన్స్ తెచ్చిన ఘనత, ఉగాది నాటికి ఇంటింటికి తాగునీటిని సరఫరా చేసే ప్రక్రియ టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తమ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకే చిన్న సంఘటనకు కూడా ఢిల్లీ నుంచి నాయకులను రప్పించి రాద్దాంతం చేస్తున్నారని తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి తమ్ముల నాగేశ్వర్‌రావు

ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నిజాం కాలం నుంచి నేటి వరకు మంథని నియోజకవర్గంలో నదులు, వాగులు దాటేందుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. 57ఏళ్ల పాలనలో గత ప్రభుత్వాలు మానేరునదిపై రెండు వంతెనలు నిర్మిస్తే, మూడు సంవత్సరాల్లోనే తమ ప్రభుత్వం మూడు వంతెనలు మంజూరు చేసిందన్నారు. ఖమ్మంపల్లి, ఓడేడ్‌ల వద్ద వంతెనల నిర్మాణంతో భూపాలపల్లి, వరంగల్ వెళ్లేందుకు ప్రజలకు రవాణా భారం తగ్గుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని ప్రభుత్వ సలహాదారుడు వివేక్ తెలిపారు. ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ గత ఏడాది ఓడేడ్ వద్ద మానేరుపై వంతెననిర్మాణ పనులు ప్రారంభించినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సం వత్సరం గడువుకు వారం ముందే ఖమ్మంపల్లిలో మానేరుపై వంతెన నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ముత్తారం, మల్హర్ మండలాలు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. మూడేళ్ల పాలనలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం మానేరుపై రెండు వంతెనలు మంజూరు చేసిందన్నారు. మానేరు నదిపై రెండు చెక్ డ్యాంల మంజూరుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుతో రెండేళ్లలో ఉత్తర తెలంగాణ కోన సీమను తలపించబోతుందన్నారు. ఐకేపీ మండల సమాఖ్యకు మంజూరైన రూ.1.20 కోట్ల చెక్కును పంపిణీ చేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, ఐసీడీఎస్ ఆర్గనైజర్ విజయారెడ్డి, ఎంపీపీలు అత్తె చంద్రమౌళి, ఏగోళపు కమలశంకర్‌గౌడ్, జెడ్పీటీసీలు మూల సరోజనపురుషోత్తంరెడ్డి, మందల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు ఎక్కేటి అనంతరెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, ఏఎంసీ చెర్మన్ మంజుల, కిరణ్, సర్పంచ్‌లు తీర్థాల లక్ష్మయ్య, చెలుకల అశోక్, ఇల్లెందుల అశోక్, శంకెసి రవీందర్, ఎంపీటీసీ బండారి సుధాకర్, శ్రీమల్ల ఆహాల్య, నాయకులు పొతిపెద్ది కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ, ఏగోళపు శంకర్‌గౌడ్, రొడ్డ శ్రీనివాస్, బేతు కుమార్, మేడగోని సతీష్ పాల్గొన్నారు.

రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్

● జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు

● ఎంపీ వినోద్‌కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ఏర్పాటు కోసం రూ.7 కోట్లు మంజూరయినట్లు ఎంపీ వినోద్‌కుమార్ తెలిపారు. తెలంగాణలోనే కరీంనగర్ ముఖ్య పట్టణమైనందున జిల్లా కేంద్రంలో సింథిటిక్ ట్రాక్‌ను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి విజయ్‌గోయల్‌ని కలిసి కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఖేలో ఇండియా పథకం కింద రూ. 7 కోట్లు మంజూరు చేశారు. ఈ ట్రాక్‌ను జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతో ప్రాంతీయ పాఠశాలలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 250 మంది బాల బాలికలతో పాటు జిల్లాలోని క్రీడాకారులకు ఈ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను అతి తక్కువ కాలంలో తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎండీ డి దినకర్‌బాబులకు, సిబ్బంది అశోక్‌కుమార్, డీడీ రమణ, రవీందర్ తదితరులు సహకారమందించారు. కరీంనగర్‌కు మంజూరైన సింథిటిక్ ట్రాక్ రాష్ట్రంలోనే మూడోది. ఈ ట్రాక్ ఏర్పాటు వల్ల కరీంనగర్ జిల్లా క్రీడాకారులకే కాకుండా ఉత్తర తెలంగాణ అథ్లెటిక్ క్రీడాకారులకు వరప్రదాయని కానున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు చేయడంతో జిల్లాస్థాయి క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలతో పాటు ఒలంపిక్ మెడల్స్ సాధించే అవకాశం కలుగుతుంది. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల నిర్వహణకు సైతం వేదికగా కరీంనగర్ నిలువనున్నది. ట్రాక్ నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించిన కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌కు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, నందెల్లి మహిపాల్, సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు.

జగిత్యాల నుంచి షిర్డీ వరకు ప్రత్యేక రైలు

● రైల్వే మంత్రికి విన్నవించిన నిజామాబాద్ ఎంపీ కవిత

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల నుంచి షిర్డీకి రైల్వే సర్వీస్‌ను పొడిగించాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, రైల్వే శాఖ మంత్రి సురేష్ ప్రభును కలిసి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయతో కలిసి ఆమె రైల్వే శాఖ మంత్రిని కలిశారు. జగిత్యాల జిల్లా కేంద్రమైనందున రైల్వే సర్వీస్‌ను పెంచి దేశవ్యాప్తంగా కనెక్టివిటీని పెంచాలని కోరారు. జగిత్యాల వరకు తిరుపతి, లోకమాన్య సర్వీస్‌ను పొడగించాలని, వరంగల్-షిర్డీ మధ్య కొత్త సర్వీస్‌ను ఆరంభించాలన్నారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతి పుణ్యక్షేత్రం వరకు వారానికి ఒక్క రోజే రైల్వే లైన్ ఉందని, దాన్ని వారంలో ఐదు రోజులకు పెంచాలని గతంలో ఎంపీ వినోద్ కుమార్ విన్నవించారని గుర్తు చేశారు. కరీంనగర్-తిరుపతి సర్వీస్‌ను జగిత్యాల వరకు పొడిగిస్తే జగిత్యాలతోపాటు నిర్మల్, ఆసిఫాబాద్ ప్రజలకు కూడా ఉపయోగపడుతుందన్నారు. విజయవాడ, కాజీపేట కూడళ్లతో కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ముంబాయి నుంచి నిజామాబాద్ వరకు లోకమాన్య సర్వీస్ నడుస్తోందని, దాన్ని కరీంనగర్ వరకు పొడగించాలని కోరారు. ముంబాయి-నిజామాబాద్-మెట్‌పల్లి-కోరుట్ల-జగిత్యాల-కరీంనగర్ వరకు పొడగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. మొదటి నుంచి జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు ముంబాయితో



రైల్వే శాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కవిత

మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. జగిత్యాలను ఇతర జిల్లాలతో అనుసంధానం చేస్తే 9 పుణ్య క్షేత్రాలకు ఇక్కడి ప్రజలు రైలు మార్గం ద్వారా వెళ్లే వెసులుబాటు ఉంటుందన్నారు. జగిత్యాల రైల్వే స్టేషన్‌లో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డుకు రైల్వే గేట్లు అడ్డంగా ఉన్నాయని, గత పాలకుల తప్పిదం వల్ల ఇది జరిగిందని చెప్పారు. ఆ ప్రాంతంలో ఓవర్ బ్రిడ్జి నిర్మించి రోడ్డును ఉపయోగంలోకి తేవాలని కోరారు. జగిత్యాల నుంచి మేడిపల్లి, ఇబ్రహీంపట్నంలో ప్రత్యేక రైల్వే స్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

పోలీసుల వేధింపులు భరించలేకే ఆత్మహత్యాయత్నం

● సివిల్ మ్యాటర్‌లో పోలీసుల అత్యుత్సాహం ● పౌర హక్కుల సంఘం నాయకుల వెల్లడి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: పోలీసుల వేధింపులు భరించలేకనే జగిత్యాలలోని జంబిగద్దె ప్రాంతానికి చెందిన భైరి రాజేశ్వరి అనే వితంతువు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు నిజ నిర్ధారణలో వెల్లడయిందని పౌర హక్కుల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి చుక్క గంగారెడ్డి, కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలయ్య మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గూర్చి మొదట ఎస్పీ అనంతశర్మకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిందన్నారు. నిందితులతో చేతులు కలిపిన పోలీసులు రెండు రోజుల తర్వాత భైరి రాజేశ్వరి, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులపై తప్పుడు కేసు పెట్టి వేధించారని ఆరోపించారు. తాము చెప్పినట్లు విని ఆస్తిని వదులుకోకుంటే పీడీయాక్ట్ నమోదు చేస్తామని జగిత్యాల పోలీసులు, బాధితులను వేధించినట్లు తమ నిజ నిర్ధారణలో తేలినట్లు వివరించారు. భైరి రాజేశ్వరి భర్త చనిపోక ముందు ఇంటిని తాకట్టుపెట్టి అప్పు తీసున్నారు. ఆ అప్పు కింద ఇంటిని కబ్జా చేయాలని చూస్తున్న నిందితులకు పోలీసులు సహకరిస్తూ సివిల్ మ్యాటర్లలో అత్యుత్సాహం చూపిస్తున్నారని తెలిపారు. బాధితులను హింసించిన పోలీసులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
20
బుధవారం ○ 2-8-2017

5న ఎన్టీపీసీ డైరెక్టర్ పాండే పర్యటన

జ్యోతినగర్ : ఎన్టీపీసీ డైరెక్టర్(ప్రాజెక్ట్స్) ఎస్‌సీ పాండే ఈనెల 5న రామగుండం ప్రాజెక్టులో పర్యటించనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 1,600 మెగావాట్ల(800 మెగావాట్ల రెండు యూనిట్లు) తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు మొదటి దశ పనులను ఆయన పరిశీలించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన నిర్మాణ పనుల

టీఎస్‌టీపీపీ నిర్మాణ పనులపై సమీక్ష

పై డైరెక్టర్ పాండే ఉన్నతస్థాయి సమీక్ష చేస్తారు. ప్రణాళికల ప్రకారం(షెడ్యూల్) టీఎస్‌టీపీపీ నిర్మాణ పనులపై ఆయన ప్రాజెక్టు అధికారులకు సూచనలు చేయనున్నారు. డైరెక్టర్ పాండే పర్యటన కోసం స్థానిక ఎన్టీపీసీ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.


ఎస్.సి. పాండే

టీఆర్‌ఎస్‌తో రాజకీయ పొత్తులుండవు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి : వచ్చే సాధారణ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ పార్టీతో రాజకీయ పొత్తులు ఉండవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనసభ పక్ష ఉపనేత డాక్టర్ లక్ష్మణ్ స్పష్టం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కాట్నపల్లి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికి అంబేద్కర్ చౌరస్తా వరకు మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో పార్టీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్‌కు, బీజేపీకి సైద్ధాంతిక పరమైన విభేదాలు ఉన్నాయని, ఆ పార్టీ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతు ఇచ్చినంత మాత్రనా ఆ పార్టీతో పొత్తులుంటాయని భావించకూడదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బంగారు లక్ష్మణ్

బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినం

బీజేపీ అధికారంలోకి వస్తేనే అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకోవడం సాధ్యమవుతుందన్నారు. నిజాం పాలనను తెరమీదకు తీసుకు వచ్చిన పార్టీ టీఆర్‌ఎస్ అని విమర్శించారు. తెలంగాణ వస్తే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించిన కేసీఆర్ ఆ తర్వాత ఆ మాటే మరిచారన్నారు. మజ్లిస్ పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. సెప్టెంబర్ 17న బీజేపీ ఆధ్వర్యంలో పల్లెపల్లెనా విమోచన దినాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నియంతృత్వ, బంధుప్రీతి, కుటుంబపాలన సాగుతోందని, మంత్రులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. టీఆర్‌ఎస్ పాలనపై ప్రజలు విసిగిపోతున్నారన్నారు. రైతులపై కేసులు పెట్టి జైల్లో తోసిన చరిత్ర టీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి, ఆ పథకాన్ని తుంగలో తొక్కారన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా చెలరేగి పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వారికి కొమ్ము కాస్తు అడ్డువచ్చిన వారిపై పోలీస్ జులుం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇందుకు సిరిసిల్ల, నేరెళ్ల సంఘటనలే నిదర్శనమన్నారు. ఇసుక లారీల వల్ల ప్రమాదాలు జరిగి అమాయకప్రజల ప్రాణాలు పోతుంటే లారీలను అడ్డుకున్న దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడం ప్రభుత్వ వైఖరిని వెల్లడిస్తోందన్నారు. దళితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ వారికి అండగా ఉండి రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముఖం చాటేశారన్నారు. 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరిస్తామని చెప్పి చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళఖాతంలో తోసేశారని, ప్రత్యామ్నాయం భారతీయ జనతాపార్టీయేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అవినీతి రహిత పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. దేశంలో 18 రాష్ట్రాలో బీజేపీ అధికారం చేపట్టిందని, మరో నాలుగు రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలకు మద్దతు ప్రకటించిందన్నారు. టీఆర్‌ఎస్‌కు మండల, జిల్లా కమిటీలు లేవని, అంతా సీఎం కేసీఆరే చూసుకుంటున్నారని అన్నారు. ఈ నెల 3వ తేదీ వరకు జిల్లా కార్యవర్గ సమావేశాలు జరుగుతాయన్నారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుని ప్రజా సమస్యలే లక్ష్యంగా పోరాడాలన్నారు.

10 నుంచి మండల స్థాయిలో ఆందోళనలు

ఈ నెల 10 నుంచి 28 వరకు స్థానిక సమస్యలపై మండల స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమ్మేళనాలు నిర్వహిస్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడాలని, 2019 ఎన్నికలు లక్ష్యంగా ముందుకు సాగాలని డాక్టర్ లక్ష్మన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బల్మూరి వనిత, మాజీ ఎమ్మెల్యే కపిలవాయి దిలీప్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కుమార్, అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీస అర్జున్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రావుల రాజేందర్, కర్రె సంజీవరెడ్డి, పుట్ట మొండయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జీ పిన్నింటి రాజు, పార్టీ నాయకులు కొమ్ము తిరుపతి, శాత్రాజు రమేష్, కడారి అశోక్ రావు, కటకం సునీల్‌రావు, లింగారావు, ఆది కేశవరావు, ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కోట రాంరెడ్డి, పిట్టల రమేష్, పల్లె సదానందం, ఎండీ ఫహీమ్, మహిళా నాయకురాళ్లు సుజాత రెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.

హరిత విప్లవంలో అగ్రస్థానం

- పల్లెల నుంచి పట్టణాల వరకు ముమ్మరంగా హరితహారం
- అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి
- మంత్రులు తుమ్మల, ఈటల
- సింగరేణి ఆర్‌జీ-3 డివిజన్‌లో లక్ష మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం



లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు తుమ్మల, ఈటల

మంథని(రామగిరి) : హరిత విప్లవంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలోఉందని మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటినరీకాలనీ పరిధి కోల్ కారిడార్ రోడ్డు వద్ద సింగరేణి ఆర్‌జీ-3 డివిజన్ ఏర్పాటుచేసిన వందెకరాల స్థలంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి మంత్రులు ప్రారంభించి ప్రసంగించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చొరవతో ప్రస్తుతం పల్లెల్లో నుంచి పట్టణాల వరకు హరిత విప్లవం కొనసాగుతోందన్నారు. ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హా రం కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యం అ గ్రభాగాన నిలుపడం అభినందనీయమన్నారు. సామాజిక బాధ్యతగా సింగరేణి సంస్థ ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు మొక్కలు పెంచుతున్న తీరు భేష్‌గా ఉందన్నారు. మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలోనే హరిత విప్లవంలో తెలంగాణ అగ్రభాగాన ఉందన్నారు. ప్రకృతి పచ్చగా ఉంటేనే సేద్యం తోపాటు ఆరోగ్య కరమైన వాతావరణం ఉంటుందన్నారు. ప్రభుత్వ సలహాదారుడు వివేక్ మాట్లాడుతూ ప్రపంచంలో చైనా, బ్రిజిల్ మాత్రమే పెద్ద చెట్లు పెంచుతున్నాయని, వాటి తర్వాత తెలంగాణలో కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.

ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ ప్ర భుత్వం తీసుకుంటున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్) చంద్రశేఖర్, ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ అపూర్వరావు, టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, ఉపాధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, జీఎంలు రాజేందర్‌రెడ్డి, వీరారెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, విజయ్‌బాబు, ఎస్‌వోటూ జీఎం శ్రీనివాస్, ప్రాజెక్టు అధికారులు వీరాస్వామి, శ్రీనివాస్‌రావు, ఆర్డీవోలు పద్మయ్య, అశోక్‌కుమార్, ఏజీఎం టీవీరావు, అధికారులు శ్రీధర్, కిషన్, జగన్మోహన్‌రావు, లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వర్‌రావు, సుధాకర్, హీరియా, రవీందర్, డెవిడ్, ప్రభాకర్, జేఎన్‌టీయూ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ నాలుగు నెలల్లో

6,159 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

2017-18లో జనరేషన్ లక్ష్యం 19,638 మిలియన్ యూనిట్లు


రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు

జ్యోతినగర్ : రామగుండం ఎన్టీపీసీలో 2017-18 ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో 81 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్(పీఎల్‌ఎఫ్)తో 6159 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. వర్షాకాలంలో దక్షిణాదిలో విద్యుత్ డిమాండ్ తగ్గిన నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం జూన్, జులై మాసాలలో ఉత్పత్తిని కుదించారు. జులై నెలలో 83.71 శాతం పీఎల్‌ఎఫ్‌తో 1620 మిలియన్ యూనిట్ల మేరకు విద్యుత్ ఉత్పత్తి అయింది. ఈ ఆర్థిక సంవత్సరం 19,638 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో 20,500 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయాలని టార్గెట్‌గా నిర్దేశించగా లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. దీంతో ఈడాడి వార్షిక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని కుదించినట్లు తెలుస్తున్నది. గత ఆర్థిక సంవత్సరంలో రామగుండం ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను దిగుమతి చేసుకోవడంలో దక్షిణాది రాష్ట్రాలు నిరాసక్తత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే పరిస్థితి ఉన్నప్పటికీ డిమాండ్ తగ్గిన కారణంగా ఉత్పత్తిని కుదించారు. 2016-17 ఆర్థిక సంవత్సరం సుమారు 1300 మిలియన్ యూనిట్ల ఉత్పత్తికి నష్టం వాటిల్లినట్లు గతంలో ఎన్టీపీసీ అధికార వర్గాలు ధృవీకరించాయి.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



